


సోమశిలలో 13.884 టీఎంసీల నిల్వ



అనంతసాగరం, మార్చి 10: సోమశిల పూర్తిసామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా, ఆదివారం నాటికి జలాశయంలో 13.884 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. దిగువ డెల్టాకు 1600, ఉత్తర కాలువకు 600, దక్షిణ కాలువకు 400 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నామన్నారు.


ప్రమాద ఘంటికలు !

జిల్లాలో నీటి సమస్య ముంచుకొస్తోంది. ప్రాజెక్టుల్లో నీటిమట్టం పడిపోతుండగా, ఇంకా మూడు వారాల పాటు సాగుకు నీరివ్వాల్సి ఉంది. మరో వైపు ఎండలు మొదలవుతుండగా మంచినీటి అవసరాలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో నీటిని పొదుపుగా చివరి ఆయకట్టు వరకు అందించాల్సి ఉండగా, మధ్యలోనే అనధికార ఆయకట్టు రైతులు మోటార్లతో తోడేస్తున్నారు. దీంతో పంటలకు నీరందక చివరి ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదే సమయంలో ఇరిగేషన్ సిబ్బందికి ఎన్నికల విధులు అప్పగించడంతో వారు నీటి యాజమాన్యంపై సక్రమంగా దృష్టి సారించలేకపోతున్నారు. ఎన్నికల నేపథ్యంలో అటు ప్రజా ప్రతినిధులు, ఇటు ఉన్నతాధికారులు నీటి యాజమాన్యంపై దృష్టి పెట్టడంలేదు. ఈ ప్రభావం వేసవిలో మంచినీటిపై పడే ప్రమాదముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

- జలాశయాల్లో పడిపోతున్న నీటిమట్టం
- చివరి ఆయకట్టుకు అందని నీరు
- మోటార్లతో తోడేస్తున్న అనధికార ఆయకట్టు రైతులు
- పర్యవేక్షించలేకపోతున్న అధికార యంత్రాంగం
- మరో మూడు వారాలు నీరివ్వాల్సిన పరిస్థితి
- ప్రణాళిక లేకుండా తాగునీటికీ కష్టాలే..!



పొదలకూరు మండలంలో ఓ కాలువపై నీటిని తోడేస్తున్న మోటార్లు



గండిపాలెం జలాశయంలో అడుగంటిన నీరు

నెల్లూరు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): సోమశిల ప్రాజెక్టులో నీటిమట్టం డెడ్ స్టోరేజీకి చేరువవుతోంది. సాగు కూడా చివరి దశకు చేరుకోవడంతో ఈ నెలాఖరు వరకు తప్పనిసరిగా నీటి విడుదల కొనసాగించాల్సి ఉంది. కొన్ని ప్రాంతాల్లో జనవరిలో నాట్లు వేయడంతో ఆ పంట కోసం ఏప్రిల్ మొదటి వారంలో కూడా నీటిని విడుదల చేయాల్సి వస్తుందని ఇరిగేషన్ అధికారులు అంచనా వేస్తున్నారు. ఆదివారానికి చూస్తే 13.884 టీఎంసీలకు సోమశిలలో నీటిమట్టం పడిపోయింది. ప్రస్తుతం మూడు వేల క్యూసెక్కులను సాగుకు విడుదల చేస్తున్నారు. ఆయకట్టు సాగుకు పూర్తిస్థాయిలో పంటకు మరో 7 టీఎంసీల వరకు నీరు ఇవ్వాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆ లెక్కన చూసుకున్నా సోమశిల ఇంకో ఏడు టీఎంసీలు మాత్రమే మిగులుతుంది. ఈ నీరే డెడ్‌స్టోరేజీతోపాటు వేసవిలో జిల్లా అంతటా తాగునీటి అవసరాలు తీర్చాల్సి ఉంది. అయితే ఇదంతా సక్రమంగా జరిగితేనే.. లేకపోతే డెడ్ స్టోరేజీ నుంచి సాగుకు నీరివ్వాల్సిన పరిస్థితులు ఏర్పడితే తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ దఫా నిర్దేశించిన ఆయకట్టు కన్నా ఎక్కువగానే పంట సాగైంది. అదే సమయంలో కాలువల వెంబడి ఉన్న అనధికార ఆయకట్టు (జామాయిల్, నిమ్మ, చేపలు, రొయ్యల గుంతలు)కు మోటార్లతో నీటిని తోడేస్తున్నారు. దీని ఫలితంగా చివరి ఆయకట్టుకు సక్రమంగా నీరు అందడం లేదు. దీనిపై నిరంతరం రైతులే ఇరిగేషన్ అధికారులను అప్రమత్తం చేయాల్సి వస్తోంది. ఇలా విచ్చలవిడిగా అనధికార ఆయకట్టుకు నీటిని తోడేస్తే ఆ ప్రభావం తాగునీటిపై పడే ప్రమాదముంది.

నీటి యాజమాన్యం చేస్తేనే..

ఈ దఫా డెడ్‌స్టోరేజీ నుంచి తాగునీటికి కేటాయింపులు ఇచ్చారు. అంటే మోటార్ల సాయంతో సోమశిలలో నీటిని తోడాల్సి ఉంటుందని ఇంజనీర్లు చెబుతున్నారు. సోమశిలలో ఐదు టీఎంసీల దిగువకు చేరితే బురద వచ్చే అవకాశం ఉందని, అప్పుడు మోటార్లతో తోడేందుకు కూడా ఇబ్బందులు ఎదురవుతాయని భావిస్తున్నారు. అదే సమయంలో వేసవిలో నీటి ఆవిరి కూడా ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఇప్పుడే మేల్కొని నీటిని పొదుపు చేయకపోతే వేసవిలో ఇబ్బందులు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఏడాది ఎండలు ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ ద్వారా తెలుస్తోంది. ఆ నేపథ్యంలో పశువులు, జీవరాశులు, భూగర్భ జలాలకు ఇబ్బందులు లేకుండా చెరువుల్లో నీటిని నిల్వ చేయాల్సిన అవసరముంది. అయితే ఇంతటి కఠిన పరిస్థితుల్లో నీటి యాజమాన్యంపై దృష్టి పెట్టేవారు లేకుండా పోయారు. సాగునీటి సలహా మండలి సమావేశంలో నీటి కేటాయింపులపై నిర్ణయం తీసుకున్నాక కాలువలపై నీటి యాజమాన్యాన్ని పర్యవేక్షించేం దుకు ఇరిగేషన్, వ్యవసాయ అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. అయితే కీలకమైన ఇరిగేషన్ ఇంజనీర్లకు ఎన్నికల విధులు కేటాయించారు. వారంతా ఎన్నికల శిక్షణలో పడిపోయారు. దీంతో కాలువలపై నీటి యాజమాన్యాన్ని పట్టించుకునే వారు లేకుండా పోయారు. వచ్చే వారంలో ఎన్నికల కోడ్ రానుంది. ఆ తర్వాత పూర్తిగా ఎన్నికల విధుల్లోకి వెళ్లిపోతారు. అప్పుడు నీటి యాజమాన్యాన్ని పట్టించుకునేవారు కొరవడుతారు. ఎన్నికల నేపథ్యంలో అటు ప్రజాప్రతినిధులు, ఇటు జిల్లా ఉన్నతాధికారులు నీటి నిర్వహణపై దృష్టి పెట్టడం లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో తాగునీటికి ఇబ్బందులు తప్పవన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.



నెల్లూరు మూలాపేట వీధుల్లో సాగుతున్న ముక్కంటి రథోత్సవం (ఇన్‌సెట్‌లో) రథంపై ఆశీనులైన ఆది దంపతులు

- వైభవంగా ముక్కంటి రథోత్సవం
- కిక్కిరిసిన మూలాపేట వీధులు

జై శంకర.. జైజై శంకర !

నెల్లూరు (సాంస్కృతికం) మార్చి 10: నెల్లూరు నగరంలోని మూలాపేట వీధులన్నీ ఆదివారం భక్తులతో కిక్కిరిసి పోయాయి. హర..హర.. మహాదేవ .. జై శంకర, జైజై శంకర.. ఓం నమఃశివాయ... హరోం.. హర.. శంభో .. శివ శంభో... అంటూ భక్తులు ముక్కంటి రథోత్సవంలో పాల్గొన్నారు. మూలస్థానేశ్వరుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వైభవంగా రథోత్సవం జరిగింది. భారీసంఖ్యలో భక్తులు తరలివచ్చి ఈ ఉత్సవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఉదయం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, విశేష పూజలు జరిగాయి. అనంతరం శివపార్వతులను పల్లకిలో అలంకరించి, ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామివారి రథంపై ఆశీనులను చేశారు. ఉభయకర్త అల్లూరి గిరీశ్‌రెడ్డి, ఆలయ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, జిల్లా సహాయ కమిషనర్ జే శ్రీనివాసరావు, సహాయ కమిషనర్ కే జనార్దన్‌రెడ్డి, ఈవో ఆరంబాకం వేణుగోపాల్‌లు ముందుగా రథానికి పూజలు చేసి, కొబ్బరికాయలు కొట్టి, గుమ్మడికాయ దిష్టి తీసి రథోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం రథోత్సవం బ్రాహ్మణవీధి, ఈఎస్ఆర్ఎం హైస్కూల్, పొట్టిశ్రీరాములు విగ్రహం, అలంకార్‌సెంటర్, రాజాగారివీధి, రావిచెట్టు సెంటర్ మీదుగా మూలాస్థానేశ్వరాలయం వరకు సాగింది. రథంలో ఊరేగుతున్న ఆదిదంపతులకు భక్తులు దారి పొడవునా కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతులు సమర్పించారు. భక్తులకు స్థానికులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ప్రసాదాలు, మజ్జిగ, తాగునీరు, పండ్ల రసాలు, పుచ్చకాయలు వంటివి అందచేశారు. బాణసంచా, మంగళవాయిద్యాలు, తెనాలి బ్యాండు మేళాల మధ్య రథోత్సవం కనుల పండువగా సాగింది. అలాగే మూలాపేట నీలకంఠేశ్వరస్వామి రథోత్సవం కూడా వైభవంగా జరిగింది. భారీ సంఖ్యలో భక్తులు రథోత్సవాన్ని వీక్షించి తరించారు.



మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

సిద్ధం సభకు కందుకూరు నేతలు దూరం

- సీఎం కార్యక్రమానికి వెళ్లని మహీధర్ వర్గం
- మద్యం, బిర్యానీ, నగదు పంపిణీ చేసినా స్పందన అంతంత మాత్రమే

కందుకూరు, మార్చి 10: మేదరమెట్ల సమీపంలో ఆదివారం నిర్వహించిన సిద్ధం బహిరంగసభకు కందుకూరు నియోజకవర్గంలో స్పందన అంతంత మాత్రంగానే కనిపించింది. సిటింగ్ ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి అనుచర వర్గమంతా సభకు వెళ్లేదిలేదని తీర్మానం చేశారు. దీంతో ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్, ఇతర ముఖ్యనేతలు జనసమీకరణ కోసం శ్రమించినా ఆశించిన ఫలితం కనిపించలేదు. మహీధరరెడ్డి స్థానికంగానే ఉన్నప్పటికీ సభకు వెళ్లలేదు. దీంతో వాహనాల సంఖ్యను కూడా తగ్గించి పంపినా ప్రజలు తక్కువసంఖ్యలోనే వెళ్లారు. బిర్యానీ, మద్యంతో పాటు రూ. 500 నగదు కూడా అందజేసినా జనసమీకరణ జరగలేదు. కందుకూరు మండలంలో కోవూరు, పందలపాడు, విక్కిరాలపేట, నరిశెట్టివారిపాలెం, జిల్లెలమూడి, మహదేవపురం, కొండముడుసుపాలెం, మోపాడు, శ్రీరంగరాజపురం, జి. మేకపాడు తదితర గ్రామాల నుంచి అసలు వాహనాలే ఏర్పాటుచేయలేదు. మాచవరం నుంచి అసమ్మతి నేతలుగా ఉన్న ఇద్దరు ముగ్గురు కలిసి కారులో వెళ్లినట్లు తెలిసింది. కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల నుంచి కూడా ఒక్క వాహనం కూడా వెళ్లలేదు. గుడ్లూరు మండలంలోనూ అనేక గ్రామాలకు బస్సులు ఏర్పాటుచేయలేదు. ఆ మండలంలో కూడా ఆశించిన రీతిలో జనసమీకరణ జరగలేదు. ఉలవపాడు మండలంలో ఓ సామాజికవర్గంలోని ముఖ్యమైన నాయకులంతా ఈ కార్యక్రమానికి దూరంగా ఉండిపోయారు. మండలంలో తొలుత 70 బస్సులు ఏర్పాటుచేయాలనుకున్నా 30కే కుదించారు. కరేడు పంచాయతీలో అలగాయపాలెం, టెంకాయచెట్లపాలెం తదితర కాలనీలవారు అసలు కదలేందుకు ఇష్టపడలేదు. మద్యం, బిర్యానీ, నగదు తాయిలాలు చూపించినా స్పందన లేదు. వలేటివారిపాలెం మండలంలోనూ 20కిపైగా పంచాయతీలున్నా 10 బస్సులే ఏర్పాటుచేశారు. ఈ మండలంలోనూ ముఖ్యనేతలంతా కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. లింగసముద్రం మండలం నుంచి ముఖ్యనేతలు వెళ్లకపోవటంతో గ్రామాల నుంచి పరిమిత సంఖ్యలోనే వెళ్లారు.



మద్యం కొనుగోలు కోసం ఉలవపాడులో ఆపిన తిరుపతి జిల్లా నగరి నియోజకవర్గానికి చెందిన బస్సు



ఉలవపాడులో మద్యం దుకాణం వద్ద గుమిగూడిన నగరి, పుంగనూరు, చిత్తూరు, సూళ్లూరుపేట ప్రాంతాల వైసీపీ కార్యకర్తలు

ఉలవపాడులో విడిది

ఉలవపాడు : సిద్ధం సభకు వెళ్లేవారికి ఉలవపాడు విడిదిగా మారింది. రాయలసీమ నుంచి కార్యకర్తలు తరలివెళుతూ ఆదివారం మధ్యాహ్నం మద్యం షాపుల వద్ద హడావిడి చేశారు. నగరి, పుంగనూరు, చిత్తూరు నియోజకవర్గాల కార్యకర్తలు బీర్లు, మద్యం భారీగా కొనుగోలు చేశారు. హైవేపై బిర్యానీ హోటళ్లు కిక్కిరిశాయి.

మద్యం, నగదు పంపిణీ

కావలి : కావలి నియోజకవర్గం నుంచి సీఎం సిద్ధం సభకు తరలివెళ్లే ప్రజలకు నగదు, మద్యం ఇచ్చి బస్సులు ఎక్కించినట్లు సమాచారం. నియోజకవర్గంలోని కావలి పట్టణం, కావలి రూరల్, బోగోలు, అల్లూరు, దగదర్తి మండలాలకు 72 బస్సులను కేటాయించగా, బస్సులు ఫుల్ కాకుండానే వెళ్లాల్సి వచ్చింది. జనసమీకరణ కోసం కావలి ఎమ్మెల్యే ఒక్కో మనిషికి వెయ్యి రూపాయలు ఖర్చు పెట్టేలా నేతలకు నగదు ముట్టచెప్పినట్లు సమాచారం.

అమ్మో.. సీఎం సభా ?

- ఆర్టీసీ బస్సులు వెళ్లడంతో ప్రయాణికుల ఇక్కట్లు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) : రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా సీఎం సభ జరుగుతుందా ? అయితే ఆ రోజు ప్రజలు తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాల్సిందే. ఎందుకంటారా ? ఆయా జిల్లాల పరిధిలోని వైసీపీ నాయకులు ప్రజలను వేలాదిగా తరలిస్తున్నారు. అందుకు ఆర్టీసీ బస్సులు అవసరం కావడంలో వాటిని తీసుకెళుతున్నారు. దీంతో ప్రజలకు ప్రయాణ కష్టాలు తప్పడం లేదు. కాగా ఆదివారం మేదరమెట్లలో జరిగిన సిద్ధం సభకు నెల్లూరు రీజియన్ నుంచి 320 బస్సులను తరలించారు. దీంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు.



చేజర్ల : మేదరమెట్లకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న తిరుమల డిపో బస్సు



ఆత్మకూరు : బస్సులు లేక వెలవెల బోతున్న మున్సిపల్ బస్టాండ్

బస్టాండ్ వెలవెల

ఆత్మకూరు : స్థానిక ఆర్టీసీ డిపో పరిధిలో 44 ఆర్టీసీ బస్సులు ఉంటే 34 బస్సులను సిద్ధం సభకు కేటాయించారు. మిగిలిన 10 బస్సులు నెల్లూరు, కావలి, సోమశిల తదితర ముఖ్యమైన మార్గాల్లో నడిపారు. ముఖ్యంగా పల్లెలకు వెళ్లే బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు వేచి చూడాల్సి వచ్చింది. చివరకు అధిక ధరలు చెల్లించి ఆటోలు ప్రయాణించారు. సభకు వెళ్లే వారికి ఒక్కొక్కరికి రూ. 700, విజిటబుల్ బిర్యానీ, లెమన్ రైస్, పెరుగన్నం ప్యాకెట్లు ఇచ్చారని సమాచారం.

వైసీపీ సభకు తిరుమల బస్సులా... ?

చేజర్ల : మేదరమెట్ల సిద్ధం సభకు తిరుమల డిపో బస్సులు తరలించడంపై ప్రజలు విమర్శలు గుప్పించారు. ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకే తిరుపతిడిపోతో పాటు తిరుమల డిపో బస్సులు తరలించారని పలువురు పేర్కొన్నారు.



అనంతసాగరం నుంచి సిద్ధం సభకు బయలుదేరనున్న తిరుమల సర్వీసు

తిరుమలేశా.. ఇందేందయ్యా !

అనంతసాగరం : సిద్ధం సభకు అనంతసాగరం నుంచి నాలుగు సర్వీసులు వెళ్లగా, అవి చిత్తూరు, తిరుపతి ప్రాంతాలకు చెందిన తిరుమలకు వెళ్లే సప్తగిరి సర్వీసులు కావడం గమనార్హం. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా పార్టీ కార్యక్రమానికి తిరుమల సర్వీసులు వినియోగించుకోవడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేశారు.

బాబుతో బొల్లినేని భేటీ

- పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా నియామకం
- ఎన్నికల్లో గెలుపునకు కృషి చేస్తానని రామారావు వెల్లడి
- నేడు నెల్లూరులో ఉదయగిరి నేతలతో సమావేశం

నెల్లూరు, మార్చి 10(ఆంధ్రజ్యోతి): ఉదయగిరి టీడీపీ వ్యవహారం ఓ కొలిక్కి వచ్చింది. టికెట్ వ్యవహారమై అలకబూనిన మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావును చంద్రబాబు తన వద్దకు పిలిపించుకొని సర్దుబాటు చేశారు. ఉదయగిరి టీడీపీ అభ్యర్థిగా కాకర్ల సురేశ్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. 20 ఏళ్లుగా పార్టీ కోసం శ్రమిస్తున్న తనకు టికెట్ ఇవ్వకపోగా, మాటమాత్రమైనా చెప్పకుండా కాకర్ల సురేశ్‌కు టికెట్ ఖరారు చేయడం బొల్లినేనిని తీవ్రంగా కలిచివేసింది. తీవ్ర మనస్తాపానికి గురైన బొల్లినేని చంద్రబాబు ఆదేశాల మేరకు బీద రవిచంద్ర వెంటబెట్టుకొని హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. ఆదివారం మధ్యాహ్నం సుమారు గంటన్నరసేపు చంద్రబాబు, రామారావు, ఎన్ఆర్ఐ ధనియాల వెంకటేశ్వర్లు, బీద రవిచంద్ర రాజకీయాలపై చర్చించుకున్నారు. రాష్ట్ర పార్టీ సమాచారం మేరకు, రామారావు రాజకీయ భవిష్యత్తుకు సంబంధించి చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చినట్లు తెలిసింది. జాతీయ కమిటీలో క్రియాశీలక పదవితోపాటు అధికారంలోకి వచ్చిన తరువాత టీడీపీ ఢిల్లీ వ్యవహారాల ఇన్‌చార్జి బాధ్యతను బొల్లినేనికి అప్పగిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చినట్లు తెలిసింది. టీడీపీకి సేవలందిస్తున్న ఎన్ఆర్ఐ ధనియాల వెంకటేశ్వర్లుకు కూడా తగిన న్యాయం చేస్తానని అధినేత హామీ ఇచ్చినట్లు రాష్ట్ర పార్టీ తెలిపింది. చంద్రబాబుతో భేటీతో సంతృప్తి చెందిన బొలినేని వెంకటరామారావు ఉదయగిరిలో పార్టీ గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ క్రమంలో సోమవారం నెల్లూరులో ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ ముఖ్య నేతలతో బొల్లినేని రామారావు సమావేశం కానున్నారు. వారిని ఎన్నికలకు సన్నద్ధం చేయనున్నారు. కాగా మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావును టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కె అచ్చన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాసారం ఈ నియామకం జరిపినట్లు ఆయన ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



చంద్రబాబుతో భేటీ అయిన బొల్లినేని రామారావు, బీద రవిచంద్ర, ధనియాల వెంకటేశ్వర్లు

కంటైనర్ టెర్మినల్‌పై స్పష్టమైన ప్రకటన చేయాలి

- మాజీ మంత్రి సోమిరెడ్డి డిమాండ్
- పోర్టు రోడ్డుపై టీడీపీ నేతలను అడ్డుకున్న సెక్యూరిటీ
- తోపులాట, స్వల్ప ఉద్రిక్తత

ముత్తుకూరు, మార్చి 10 : అదానీ కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ ఉద్యోగుల శాంతియుత ధర్నాకు మద్దతు తెలిపిన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని ఆదివారం పోర్టు సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకోవడంతో తోపులాట, స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. గోపాలపురం వద్ద పోర్టు రోడ్డులో సోమిరెడ్డి టీడీపీ నాయకులతో కలిసి టెర్మినల్ ఉద్యోగులు చేస్తున్న ధర్నాలో పాల్గొన్నారు. ఈ సమయంలో పోర్టు సెక్యూరిటీ సిబ్బంది టీడీపీ నాయకులతో దురుసుగా ప్రవర్తించడంతో సోమిరెడ్డి వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ నాయకులు తిరగబడి పోర్టు గేటు వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో సెక్యూరిటీతో తోపులాట జరిగింది. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. సమన్వయం పాటించాలని టీడీపీ నాయకులను కోరుతూ సోమిరెడ్డి పరిస్థితిని చక్కదిద్దారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా ధర్నా చేస్తున్న తమపై దౌర్జన్యం చేయడం ఏమిటని ప్రశ్నించారు. పోర్టు అధికారులు, యాజమాన్యం మంత్రి కాకాణికి తొత్తులుగా పనిచేస్తున్నారని ఆయన విమర్శించారు. కంటైనర్ టెర్మినల్ కొనసాగింపుపై పోర్టు సీఈవో జీజేరావు స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొమ్మి సురేంద్ర, మండల అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, సన్నారెడ్డి సురేశ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్, నాయకులు ఏకొల్లు కోదండయ్య, రమేశ్‌శర్మ, జనసేన సర్వేపల్లి కన్వీనర్ బొబ్బేపల్లి సురేశ్ నాయుడు, సీపీఐ నాయకులు దామా అంకయ్య తదితరులు పాల్గొన్నారు.



సెక్యూరిటీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సోమిరెడ్డి



అంతరిస్తున్న మడ అడవులు

- కనుమరుగవుతున్న గ్రీన్‌వాల్ • ముందుకొస్తున్న సముద్రం
- భవిష్యత్తుకు పెను ప్రమాదం

అల్లూరు, మార్చి 10: సముద్రానికి భూతలానికి మధ్యలో సముద్రతీరం వెంబడి దట్టంగా పెరిగే చెట్ల సమూహాన్ని మడ అడవులు అంటారు. మానవుడి స్వార్థానికి బలై రోజురోజుకీ అవి కనుమరుగవుతున్నాయి. సముద్రంలో అలలు ఉధృతంగా ఉన్నపుడు తీరం కోతకు గురికాకుండా ఇవి రక్షించే కవచంలా పనిచేస్తాయి. అలాంటి మడ అడవులు ప్రస్తుతం చూదాం నుకున్నా కనిపించడం లేదు. కారణం వాటిని పూర్తిగా తొలగించడమే. దీంతో భవిష్యత్తులో తీవ్ర ప్రమాదం ఎదుర్కోబోతున్నాం. ఇప్పటికే సముద్రంలో ఏర్పడే వాయుగుండాలు, అల్పపీడనాల కారణంగా కడలి ముందుకు వచ్చి భయానక వాతావరణాన్ని కలిగిస్తోంది. జిల్లాలో 178 కి.మీ సముద్ర తీరం విస్తరించి ఉంది. జనాబా పెరిగేకొద్దీ భూమిపై ఉండే చెట్టు, పక్షులు, వన్యప్రాణులు అంతరించిపోతున్నాయి. ఇందుకు మనిషి మూల్యం చెల్లించుకోక తప్పదని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

బలహీనపడుతున్న తీరం

తీరంలో దట్టంగా విస్తరించి ఉండే మడఅడవులను నరికేసి, ఉప్పు కయ్యలుగానో, రొయ్యల గుంటలుగానో మార్చేస్తున్నారు. దీంతో మడ అడవులు పూర్తిగా అంతరించిపోయే ప్రమాదం ఉంది. అలల ఉధృతి ఎక్కువై తీరం కోతకు గురికాకుండా ఉండేలా మడ అడవులు కాపాడుతాయి. కాలానుగుణంగా ఇవి అంతరించిపోవడంతో తీరం బలహీనపడుతోంది.

సముద్రం తీరం వెంబడి చెట్లను అత్యధికంగా పెంచడమే గ్రీన్‌వాల్. అయితే సముద్రం పక్కన చెట్ల పెంపకం కాకుండా ఆక్రమణలు కొనసాగుతున్నాయి. దీంతో సముద్ర తీరప్రాంతం గ్రీన్‌వాల్‌కు అవకాశం లేకుండా పోతోంది. ఇప్పటికే ఆక్వా సాగు అత్యధికంగా ఉండడంతో బకింగ్ హామ్ కెనాల్‌కు ఆటూఇటూ రొయ్యల గుంటలు దర్శనమిస్తున్నాయి. దీంతో గ్రీన్‌వాల్‌కు అవకాశాలు లేకుండా పోయాయి.

కనరాని గ్రీన్‌వాల్

చెట్ల పెంపకం ఏది?

మడ అడవులు నశిస్తున్నాయని, వాటికి బదులుగా తీరప్రాంతంలో చెట్ల పెంపకాన్ని చేపట్టాలని కొన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చాయి. రెండేళ్ల కిందట కొన్ని చోట్ల తాటిచెట్ల పెంపకానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం కేవలం ప్రకటనలకే తప్ప పూర్తిస్థాయిలో చేపట్టలేకపోయారు. గత ఏడాది తాటిముట్టెలు లభ్యమయ్యే సీజన్‌లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే ఈ ఏడాది ఎక్కడా కనరాలేదు.



ఉద్యమంలా చేపట్టాలి

పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది. దీన్ని విస్మరించి మనిషి స్వార్థంతో చెట్లను నరికేస్తున్నాడు. పర్యావరణ పరిరక్షణను ఉద్యమంలా చేపట్టాలి.

- షేక్ ఫాజిల్, అల్లూరు



చెట్ల పెంపకం చేపట్టాలి

తీరప్రాంతంలో సముద్ర విపత్తుల నుంచి జీవజాలాన్ని కాపాడేది మడ అడవులే. అవి అంతరించడంతో తీరప్రాంతానికి ముప్పు పొంచి ఉంది. దీన్ని నివారించాలంటే తీరప్రాంతంలో దట్టంగా సవక, జామాయిల్, తాటి తదితర చెట్ల పెంపకాన్ని చేపట్టాలి.

- కొప్పు శ్రీనివాసులు, జీవశాస్త్రం ఉపాధ్యాయుడు, అల్లూరు

శుభకార్యానికి వెళ్తూ.... పరలోకానికి

- మోటారు సైకిల్‌ను ఢీకొన్న లారీ • ఇద్దరు యువకుల మృతి
- మరో యువకుడికి తీవ్ర గాయాలు



ప్రమాద స్థలంలో హేమంత్, వెంకటేశ్వర్లు మృతదేహాలు

నాయుడుపేట టౌన్, మార్చి 10: శుభకార్యానికి వెళ్తూ... రోడ్డు ప్రమాదానికి గురై ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. పోలీసుల కథనం మేరకు... నెల్లూరు పట్టణానికి చెందిన హేమంత్, వెంకటేష్, తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి చెందిన బాలాజీ నెల్లూరులోని ఓ మిఠాయి దుకాణంలో పనిచేస్తున్నారు. ఆదివారం శ్రీకాళహస్తిలో శుభకార్యానికి హాజరయ్యేందుకు మోటారు సైకిల్‌పై ముగ్గురు స్నేహితులు బయలుదేరారు. నాయుడుపేట మండలం మూర్తిరెడ్డిపాళెం జాతీయ రహదారి సమీపంలో వెళ్తుండగా లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో హేమంత్(17), వెంకటేష్(22) అక్కడిక్కడే మృతి చెందారు. మరో యువకుడు బాలాజీ తీవ్రంగా గాయపడగా అతడిని 108 వాహనంలో నాయుడుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యసేవల కోసం తిరుపతికి తీసుకెళ్లారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



గాయపడ్డ బాలాజీ

కారు - మోటార్ బైక్ ఢీ : ఇద్దరికి తీవ్ర గాయాలు

సంగం, మార్చి 10: కారు - మోటార్ బైక్ ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని దువ్వూరు సమీపంలో ముంబాయి జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగింది. వివరాలిలా ఉన్నాయి. వినుగల్లు గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మోటార్ బైక్‌పై సంగం వైపు వచ్చి తిరిగి వెళ్తుండగా వెనుక నుంచి వేగంగా వస్తున్న కారు ఢీకొంది. దీంతో వారు కింద పడిపోవడంతో తీవ్రగాయాలయ్యాయి. 108 వాహనంలో క్షతగాత్రులను బుచ్చిరెడ్డిపాళెం వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న సంగం పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు మాట్లాడే స్థితిలో లేకపోవడంతో వారి పేర్లు తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





కారు ఢీకొట్టడంతో గాయాలైన యువకులు

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	127
లేయర్ లైవ్	73
స్కిన్ చికెన్	224
స్కిన్‌లెస్	250
లేయర్	125

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ. 6283
వెండి కిలో ధర	రూ. 74,900
వెండి ఒక గ్రాము	రూ. 76.90

ఎన్డీఏలో చేరిక సంతోషం : దినేష్‌రెడ్డి

కొవూరు, మార్చి 10 : టీడీపీ, జనసేన కలిసి ఎన్డీఏ కూటమిలో చేరడం ఎంతో సంతోషమని టీడీపీ కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బీజేపీతో కలిసి ఎన్నికలకు వెళ్లడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసమేనని తెలిపారు. ఈ కలయికను ప్రజలు స్వాగతిస్తున్నారని పేర్కొన్నారు. వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్న ముఖ్యమంత్రి జగన్ ఆగడాలను తిప్పి కొట్టేందుకు బీజేపీ అవసరమని పేర్కొన్నారు. బీజేపీతో కలిసి పనిచేయడం కొత్తకాదని, గతంలో కూడా కలిసి పనిచేశామని, అప్పుడు కూడా షైనింగ్, టీడీపీ, జనసేన, టీడీపీ కూటమి ప్రజల సంక్షేమంలో ఎక్కడ లేదా లేకుండా చేసిన చరిత్ర టీడీపీకి ఉందని తెలిపారు. బీజేపీ, జనసేన, టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం రాష్ట్ర భవితకు అవసరమని పేర్కొన్నారు.

గ్రామాల్లో బెల్టు జోరు

- ప్రభుత్వ దుకాణాల నుంచే మద్యం తరలింపు
- అధికార పార్టీ నేతలు, కొందరు వలంటీర్లే నిర్వాహకులు
- ఎన్నికల కోసం ముందుగా నిల్వలు
- పట్టించుకోని సంబంధిత అధికారులు



కావలి రూరల్, మార్చి 10: గ్రామాల్లో గుక్కెడు తాగునీరు దొరకడం గగనంగా ఉన్నా మద్యం మాత్రం ఏరులై పారుతోంది. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ అధికారపార్టీ నేతల అండదండలతో విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు వెలుస్తున్నాయి. వీటికి ప్రభుత్వ దుకాణాల నుంచి యథేచ్ఛగా మద్యం సరఫరా అవుతోంది. బెల్టు నిర్వాహకులంతా అధికార వైసీపీ నేతలు, సానుభూతి పరులు, కొందరు వలంటీర్లేనన్న ఆరోపణలు ఉన్నాయి.

● కావలి మండలంలో 6 బార్లు, 8 ప్రభుత్వ మద్యం దుకాణాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో బెంగళూరు నుంచి నకిలీ మద్యం సరఫరా చేసి కేసులు ఎదుర్కొంటూ ఎన్నికల్లో లబ్ధిపొందిన కావలికి చెందిన ఓ ప్రజాప్రతినిధి మద్యం సరఫరా వ్యవహారాల్లో సిద్ధహస్తుడిగా పేరుగాంచారు. ఆ అనుభవంతో పట్టణంలోని బార్ అండ్ రెస్టారెంట్ల నిర్వాహకుల నుంచి రూ.లక్షల్లో మామూళ్లు వసూలు చేస్తూ మద్యం అమ్మకాలకు అడ్డదారులు తొక్కేందుకు వ్యాపారులకు జోడిగా కర్ణిందారన్న ఆరోపణలున్నాయి. దీంతో బార్లలో మద్యం తాగడం మినహా ఎలాంటి పార్సిళ్లు తీసుకువెళ్లరాదన్న నిబంధనలు తుంగలో తొక్కి వారు విక్రయించే ధరకంటే బెల్టు నిర్వాహకులకే మరో రూ.10 అదనంగా చెల్లిస్తుండడంతో బార్ల నిర్వాహకులే బెల్టుషాపు

● ప్రభుత్వమే మద్యం షాపులు నిర్వహిస్తుండటంతో వాటి పక్కన ఉండే దుకాణాలపై కన్నేసిన ఎమ్మెల్యే ముఖ్య అనుచరులు అక్కడ మద్యం తాగేందుకు మందుబాబులకు అవకాశం కల్పిస్తూ ఆ షాపుల నుంచి రోజుకు రూ.2,000 చొప్పున అద్దె వసూలు చేస్తున్నట్లు సమాచారం. చెంచుగానిపాలెంకు చెందిన వైసీపీ ముఖ్యనేత రోజుకు రూ.2,000లకు మరొకరికి షాపు అద్దెకు ఇచ్చారు. అలాగే పట్టణంలోని ఒంగోలు బస్టాండ్ వద్ద షాపు, రుద్రకోట, ట్రంకురోడ్లలోని షాపుల వద్ద చెన్నాయపాలెంకు చెందిన వైసీపీ ముఖ్యనేత, ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు రోజుకు ఒక్కో షాపు నుంచి రూ.2,000 వసూలు చేస్తున్నట్లు తెలిసింది.

లకు మద్యం సరఫరా చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అలాగే ప్రభుత్వ మద్యం దుకాణాల వద్ద మద్యం సేవించకూడదన్న నిబంధనలతో పాటు ఒక వ్యక్తికి మూడు మద్యం సీసాలు మాత్రమే ఇవ్వాల్సి ఉంది. అయితే నేతల ఒత్తిడితో మద్యం షాపుల్లో సీసాకు రూ.10 అదనంగా తీసుకుని ఆది

గిన్నన్ని మద్యం సీసాలను బెల్టుషాపులకు సరఫరా చేస్తుండడం గమనార్హం. దీంతో మారుమూల గ్రామాల్లో సైతం యథేచ్ఛగా బెల్టుషాపులు నిర్వహిస్తున్నారు.

● కావలి మండలం జువ్వలగుంటపాలెం రామాలయం ఎదురుగా బెల్టు షాపు నిర్వాహకుడు వేలం పాట నిర్వహించగా, గ్రామానికి చెందిన ఓ వలంటీర్ రూ.4 లక్షలకు పాడుకున్నట్లు సమాచారం. ఇలా మండలంలోని అనేక గ్రామాల్లో

అధికార పార్టీ నేతలు బెల్టుషాపుల నిర్వహణకు వేలం పాటలు పెట్టి బెల్టుషాపులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

● ఇదిలా ఉండగా ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ముందుగానే గ్రామాల్లో భారీ ఎత్తున మద్యం నిల్వలు చేస్తున్నట్లు తెలిసింది. విచ్చలవిడిగా బెల్టుషాపులు నిర్వహిస్తున్నా, మద్యం నిల్వలు చేస్తున్నా అధికార పార్టీ నేతల ఒత్తిడితో సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. జిల్లా ఉన్నతాధికారులు ఈ విషయమై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



సావిత్రిబాయి విగ్రహానికి నివాళులర్పిస్తున్న జనసేన నాయకులు

సావిత్రీబాయి పూలేకు ఘన నివాళి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), మార్చి 10: తెలికుల మహిళా ఉద్యమకారిణి సావిత్రీబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆదివారం నగరంలోని మినీ బైపాస్‌లో ఉన్న ఆమె విగ్రహానికి జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పూలమాలలు వేసి నివాళులు ర్పించారు. అంటరానితనాన్ని రూపుమాపేందుకు సావిత్రీబాయి, జ్యోతిరావు దంపతులు సామాజిక ఉద్యమాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, నిర్మల, హసీనా, ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

13న ప్రధాని వర్చువల్ సమావేశం

- కళాక్షేత్రం నుంచి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్

నెల్లూరు(హరనాథపురం), మార్చి 10 : ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈనెల 13న సాయంత్రం 4 గంటలకు ఎన్ఎస్ఎఫ్‌డీసీ, ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ లబ్ధిదారులతో వర్చువల్‌గా సంభాషిస్తారని ఎన్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కే రమేష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నెల్లూరులోని కస్తూర్బా కళాక్షేత్రంలో జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. నెల్లూరు జిల్లాకు సంబంధించి భారత ప్రభుత్వ సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ ద్వారా గతంలో ఐదు గ్రూపుల్లో 25 మందికి రూ. 31,67,326 విలువ కలిగిన 5పిస్సెన్జింగ్ వాహనాలను అందజేశామని చెప్పారు. ఆ లబ్ధిదారులతో ప్రధాన మంత్రి మాట్లాడతారని తెలిపారు.



కనుల పండువగా ఉదయకాళేశ్వరుడి తెప్ప, రథోత్సవం

గంగాపార్వతి సమేత ఉదయకాళేశ్వరస్వామి రథోత్సవం

కొడవలూరు, మార్చి 10 : మండలంలోని గండవరంలో వెలసి ఉన్న ఉదయ కాళేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రథోత్సవం, తెప్పోత్సవం కనుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉదయం రథోత్సవం నిర్వహించారు. గంగ పార్వతి సమేత ఉదయకాళేశ్వర స్వామి రథం లాగేందుకు భక్తులు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి పోటీ పడ్డారు. రథోత్సవంలో స్వామి వారిని దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించారు. సాయంత్రం తెప్పోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాదిగలను చైతన్యపరుస్తాం

- మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లాల



మాట్లాడుతున్న మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాసులు

నెల్లూరు(హరనాథపురం), మార్చి 10 : పల్లెల్లో వర్గీకరించి మాదిగలను రాజకీయంగా చైతన్యవంతులను చేస్తామని మన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లాల శ్రీనివాసులు చెప్పారు. ఆదివారం నగరంలోని అంబేడ్కర్ భవన్‌లో మన ఎమ్మార్పీఎస్ నాయకుల సన్నాహ సభ జరిగింది. ఆయన మాట్లాడుతూ రాజకీయ ప్రాధాన్యత కల్పించిన వారికే మాదిగలు ఓటు వేస్తారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో జిల్లాలో ఎంపీ, ఎమ్మెల్యే సీట్లను మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మన ఎమ్మార్పీఎస్ గౌరవాధ్యక్షుడిగా జీవీ కృష్ణయ్యను, నగర అధ్యక్షుడిగా ఎం శ్రీనివాసులును ఎన్నుకున్నారు. నాయకులు, కార్యకర్తలను సత్కరించారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వల్లాల సునీత, సిద్దవరపు పెంచలయ్య, ముత్తూరు సుబ్రహ్మణ్యం, వస్సం కుమార్, పైడిపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌కాక్ సిలాట్ కోచ్‌లకు ప్రత్యేక శిక్షణ



శిక్షణకు హాజరైన కోచ్‌లు

నెల్లూరు (విద్య), మార్చి 10 : ఏపీ పెన్‌కాక్ సిలాట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాల కోచ్‌లకు నెల్లూరులో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. నగరంలోని నర్సింహకొండ డాక్టర్ కిషోర్ రత్నం పాఠశాలలో ఆదివారం ఈ శిక్షణ తరగతులు నిర్వహించారు. అంతర్జాతీయ చైర్మన్‌గా అసోసియేషన్ సొంతోజీ ప్రధాన కార్యదర్శి పీ మనోజ్‌సాయి మాట్లాడుతూ కోచ్‌లు నిబద్ధతతో తమ వృత్తి ధర్మాన్ని పాటించాలని కోరారు. క్రీడాకారుల ఉజ్వల భవిత ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి, శిక్షణ ఎలా అందించాలన్న అంశాలపైనే ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. పెరుగుతున్న పోటీ ప్రపంచంలో రాణించేందుకు నూతన పద్ధతులను తెలుసుకోవాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను, నైపుణ్యాలను యువ క్రీడాకారులకు అందించాలన్నారు. అనంతరం కోచ్‌ల సందేహాలను నివృత్తి చేయడమే కాక వారి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ భరద్వాజ్ రెడ్డి, టెక్నికల్ కమిటీ సభ్యులు ఎస్‌కే తాసిన్, జానీబాషా, ఎన్ లక్ష్మణ్ నాయుడు, ఎం వెంకట్రావు, కే వాసుదేవారావు, ఎస్‌కే నూర్‌బాషా, జిల్లా సభ్యులు పీ ప్రసాద్, దాయుదేశ్వరం, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కోఆర్డినేటర్ హేమలత

ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్షలు

నెల్లూరు(క్రైం), మార్చి 10 : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల్లో ఐదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 8 కేంద్రాల్లో ఆదివారం పరీక్ష నిర్వహించారు. ఉదయం ఐదో తరగతి ప్రవేశాలకు జరిగిన పరీక్షకు 2056 మంది దరఖాస్తు చేసుకోగా 1749 మంది పరీక్షకు హాజరయ్యారు. 307 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన ఇంటర్ ప్రవేశ పరీక్షకు 2346 మంది దరఖాస్తు చేసుకోగా 1993 మంది హాజరయ్యారు. 353 మంది గైర్హాజరయ్యారు. ముత్తుకూరు, పెద్దపవని, కొత్తకోడూరు, బోగోలు పరీక్ష కేంద్రాలను రాష్ట్ర పరిశీలకులు శాంతి విశాల పరిశీలించారు. జిల్లా కోఆర్డినేటర్ హేమలత బుచ్చిరెడ్డిపాళెం, ఆదూరుపల్లి, కండలేరు, సంగం కేంద్రాలను పరిశీలించారు.

పైసల్లేక... పాలన భారం!

- సచివాలయాల నిర్వహణకు నిధులివ్వని ప్రభుత్వం
- కార్యదర్శులకు తప్పని తిప్పలు
- బకాయిల చెల్లింపు ఎప్పుడో..?

వరికుంటపాడు, మార్చి 10: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మానస పుత్రికగా చెప్పుకొనే సచివాలయ వ్యవస్థ పనితీరు అస్తవ్యస్తంగా ఉంది. పెట్ల గదుస్తున్నా భవనాల నిర్మాణ పనులు అరకొరగా మాత్రమే సాగాయి. దీంతో అద్దె భవనాల్లో సచివాలయాలు నిర్వహిస్తున్నారు. వసతుల సంగతి అటుంచితే, కేవలం నిర్వహణ ఖర్చుల కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. దీంతో అక్కడి ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా ఉంది. జిల్లాలోని 549 గ్రామ సచివాలయాల్లో పనిచేసే పంచాయతీ కార్యదర్శులు నెలనెలా ఆదనపు భారం భరించలేక బెంబేలెత్తిపోతున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు మెరుగైన పాలన సాగించేందుకు ప్రతినెలా అవసరాలను సమకూర్చుకునేందుకు వారు పడరానిపాట్లు పడుతున్నారు. రోజు రోజుకు నిర్వహణ భారం పెరుగుతుండడంతో ఒకవైపు విధులు నిర్వర్తించలేక, మరోవైపు నిధులు సమకూర్చుకోలేక సతమతమవుతున్నారు.

• స్టేషనరీకి కూడా దిక్కులేదు..

ప్రతినెలా ప్రతినిత్యం అత్యవసరంగా మారిన తెల్లకాగితాలు, పెన్నులు, స్టాప్లర్లు, పిన్నులు వంటి సామగ్రికి సరిపడా నిధులను కూడా ప్రభుత్వం విడుదల చేయడంలేదు. అంతేగాక ప్రతినెలా ఇంటర్నెట్ కోసం రూ. 500 నుంచి రూ. 1000 వరకు బిల్లులు చెల్లించాల్సి వస్తుంది. వీటికితోడు ప్రతిపనికి సంబంధిత ధ్రువీకరణ పత్రాలు, రసీదులు అధిక మొత్తంలో ప్రింట్ తీసి ఇవ్వాల్సి వస్తోంది. అందుకు అవసరమైన ప్రింటర్‌కు సైతం రూ. 1200 నుంచి రూ. 1500 వరకు వెచ్చించాల్సి వస్తుంది. ఇక విద్యుత్ బిల్లులు, తాగునీటితో సహకరిస్తున్నారు, ప్రింటర్ల ఇతర పరికరాల మరమ్మతులకు అయ్యే ఖర్చులు కార్యదర్శులపైనే అదనపు భారం పడుతోంది. ఏమాత్రం ఆలస్యం జరిగినా అధికారులు, ప్రజల నుంచి ఎదురయ్యే ప్రశ్నలకు సమాధానం చెప్పుకోలేక పోతున్నారు. ప్రభుత్వం నుంచి పైసా నగదు కూడా అందకపోవడంతో ప్రతినెలా నిధులు సమకూర్చుకోవడం వారికి తలకు మించిన భారంగా మారింది.

• పంచాయతీలపై భారం

రోజువారీ కార్యకలాపాలతోపాటు పథకాల లబ్ధిదారుల జాబితాలు, ప్రచార ఫ్లెక్సీలు, సమావేశాల ఖర్చులు సైతం కార్యదర్శులే భరించాల్సి వస్తుంది. పంచాయతీకి నిధులులేని సమస్యతో ఆయా గ్రామపంచాయతీలపై భారం మోపాల్సి వస్తోంది. ప్రతినెలా సచివాలయ పనితీరు బట్టి రూ. 5 నుంచి పది, పదిహేను వేల వరకు పంచాయతీలపై ఆర్థిక భారం పడుతోంది. దీంతో కార్యదర్శులు, సర్పంచుల నడుమ



వరికుంటపాడు మండలం రామాపురం గ్రామ సచివాలయం

తరచూ ఘర్షణలు జరుగుతున్నాయి. పలుచోట్ల సర్పంచులు సహకరించకపోవడంతో కార్యదర్శులే స్వంత నగదు వెచ్చించి పాలన సాగించాల్సి వస్తోంది.

• రూ. కోట్లలో బకాయిలు

సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి నాలుగున్నరేళ్లు కావస్తున్నా, ఇంత వరకు రెండు దఫాలుగా కేవలం రూ. 2,500 మాత్రమే నిధులు అందాయి. సరాసరి నెలకు రూ. 5వేల చొప్పున ఒక్కో కార్యదర్శి ఇప్పటి వరకు సుమారుగా రూ. 27.45లక్షల స్వంత నిధులు వెచ్చించారు. అదే క్రమంలో జిల్లాలోని అన్ని సచివాలయాల పరిధిలో కార్యదర్శులు పూర్తిస్థాయిలో చెల్లించిన రూ. 14.54,85కోట్ల బకాయిలను ప్రభుత్వం ఎప్పుడు చెల్లిస్తుందో? అంటూ వారు ఆశగా ఎదురు చూస్తున్నారు. అద్దె భవనాలకు అదనంగా చెల్లించిన నగదు పరిస్థితి కూడా అలాగే ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కార్యదర్శులకు బకాయిలను చెల్లించాలి. అంతేకాక సచివాలయాల నిర్వహణకు సరిపడా నిధులను సకాలంలో విడుదల చేయాలి.

ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష



సంగం : రూమ్ నెంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

సంగం, మార్చి 10: మండలంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఆదివారం జరిగిన 5వ తరగతి, ఇంటర్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. 5వ తరగతిలో ప్రవేశ పరీక్షకు 202 మందికిగాను 162 మంది, ఇంటర్ ప్రవేశ పరీక్షకు 291 మందికిగాను 246 మంది హాజరయ్యారు. కాగా, ఈ ప్రవేశ పరీక్షకు సంగం మండలంతో పాటు చుట్టుపక్కల మండలాల నుంచి 5వ తరగతిలో ప్రవేశానికి 202 మంది, ఇంటర్‌లో ప్రవేశానికి 291 మంది దరఖాస్తు చేసుకున్నారు. కాగా, మేదరమెట్లలో సీఎం సిద్ధం సభకు జిల్లాలోని బస్సులన్నీ తరలి వెళ్లడంతో సంగం రూట్‌లో బస్సులు సరిగా లేవు. దీంతో ప్రవేశ పరీక్షకు హాజరు

బస్సులు లేక విద్యార్థుల ఇబ్బందులు

కావలసిన సుమారు 500 మందిలో రవాణా వసతి లేక సుమారు 85 మంది గైర్హాజరయ్యారు. అలాగే పరీక్షకు హాజరైనవారు ఆటోలు, మోటారుబైక్‌లపై విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్షకు తీసుకువచ్చారు. పరీక్ష ముగిసే వరకు తల్లిదండ్రులు ఉండి మోటారు బైక్‌లు, ఆటోలలో విద్యార్థులను తీసుకెళ్లారు.

చేజర్ల: మండలంలోని ఆదురుపల్లిలో ఉన్న డా. బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి, ఇంటర్‌లో ప్రవేశానికి ఆదివారం పరీక్ష నిర్వహించారు. 5వ తరగతిలో ప్రవేశానికి 203 మంది, ఇంటర్మీడియట్‌కు 197 మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ శైలజాకుమారి తెలిపారు. డిసివో పి హేమలత, అబ్జర్వర్ జి సునీత పర్యవేక్షించారు.

మురుగు కాలువల్లో పూడికతీతకు శ్రీకారం



పూడికతీత పనులను పరిశీలిస్తున్న కమిషనర్

ఆత్మకూరు, మార్చి 10: మున్సిపాల్టీ పరిధిలో పారిశుధ్యం మెరుగుదలకు అధికారులు ఆదివారం మురుగు కాలువల్లో పూడికతీ పనులకు శ్రీకారం చుట్టారు. పట్టణంలోని జేఆర్‌పేట, ఎల్ఆర్‌పల్లి, ఆర్టీసీ డిపో ఎదురుగా ఉన్న మెయిన్ కాలువ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పూడికతీత పనులను మున్సిపల్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా మాట్లాడుతూ పట్టణంలోని పలు ప్రాంతాల్లో పంట కాలువలు, మురుగు నీటి కాలువలలో ఆయా ప్రాంతాల ప్రజలు ఇళ్లలోని వ్యర్థ పదార్థాలను వేయడం వల్ల మురుగునీరు పారుదల లేకుండా నిలబడి పోవడంతో పూడికతీత పనులను చేపట్టామని, పలు ప్రాంతాల్లో ఇళ్లలో సెప్టిక్ ట్యాంకులు నిర్మించకుండా నేరుగా కాలువల్లోకి పైపులు పెట్టి వదిలేస్తుండడంతో ఇబ్బందికరంగా తయారైందన్నారు. అలాంటి ఇళ్లను గుర్తించి నోటీసులు జారీచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ జూపల్లి ప్రసాద్, ఆర్‌ఐ షేక్ ఖాసీం పాల్గొన్నారు.

రేవూరులో ఉచిత వైద్య శిబిరం

అనంతసాగరం, మార్చి 10: మండలంలోని రేవూరులో ఆదివారం ఎస్ఎస్ఆర్ క్లినిక్ ఆధ్వర్యంలో నెల్లూరు విహాస్ స్పెషలిటీ హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు పాలకొల్లు అమర్‌నాథ్‌రెడ్డి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందించారు.

అబాకస్‌లో లుంబిని విద్యార్థుల ప్రతిభ

చేజర్ల, మార్చి 10: అదిత్యాస్ ఎంటర్‌ప్రైజస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఆదివారం నెల్లూరులో జరిగిన అబాకస్ కాంపిటేషన్‌లో చేజర్ల లుంబిని విద్యాలయానికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనపరిచారు రెండో తరగతికి చెందిన జి గురుచరణ్, నాల్గో తరగతికి చెందిన ఎ హిమ షణ్ముఖప్రియ, ఐదవ తరగతికి చెందిన సిహెచ్ లహరి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు కరస్పాండెంట్ బి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయులు అభినందించారు.

వైభవంగా భీమేశ్వరుడి గ్రామోత్సవం

సంగం, మార్చి 10: మండలంలోని వంగల్లు భీమేశ్వరాలయంలో జరుగుతున్న మహా శివరాత్రి వేడుకల్లో భాగంగా శనివారం అర్ధరాత్రి భీమేశ్వరస్వామి అంబారీపై భక్తులకు దర్శనమిచ్చారు. కామాక్షిదేవి, భీమేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను అంబారీపై ఉంచి ప్రత్యేకంగా అలంకరించి అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

చేజర్ల, మార్చి 10: మండలంలోని చిత్తలూరులో సోమవారం నెల్లూరు నారాయణ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రామ టీడీపీ నాయకులు మోదేపల్లి పెంచలనాయుడు తెలిపారు. ఈ శిబిరంలో రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కావున సమీప గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చలివేంద్రం ప్రారంభం



మజ్జిగ చలివేంద్రం ప్రారంభిస్తున్న యువత

అనంతసాగరం, మార్చి 10: మండంలోని రేవూరులో ఆదివారం స్థానిక యువత సేవా కార్యక్రమాలు చేశారు. గ్రామానికి చెందిన పాశం వినయ్ అనే ఇంజనీరింగ్ విద్యార్థి ఆరు మాసాల క్రితం చెన్నైలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఆదివారం అతని జయంతి సందర్భంగా తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, మమత, అతని మిత్రులు మజ్జిగ చలివేంద్రంతో పాటు, సిమెంట్ బెంచీలను గ్రామంలో ఏర్పాటు చేశారు.

వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం : డీబీసీడబ్ల్యూవో



మాట్లాడుతున్న డీబీసీడబ్ల్యూవో వెంకటయ్య

ఆత్మకూరు, మార్చి 10 : ప్రభుత్వ బీసీ వసతిగృహాల్లో చదివే 10వ తరగతి విద్యార్థులు ఈ ఏడాది 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించి చదివిస్తున్నామని జిల్లా బీసీ సంక్షేమశాఖాధికారి వై వెంకటయ్య తెలిపారు. ఆదివారం రాత్రి ఆత్మకూరు పట్టణంలో ప్రభుత్వ బీసీ బాలికల వసతిగృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ అమలు తీరు, రికార్డులను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని తెలిపారు. పరీక్ష కాలంలో సమయం వృథా చేసుకోకుండా ప్రణాళిక ప్రకారం చదువు కోవాలని, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. పరీక్షలంటే భయపడకుండా ఒత్తిడిని జయిస్తే విజయం తథ్యమని తెలిపారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ బీసీ బాలికల కాలేజీ వసతిగృహాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏబీసీడబ్ల్యువో ఎం శ్రీదేవి, హెచ్‌డబ్ల్యువోలు మమత, సునీత పాల్గొన్నారు.

రేవూరు బీసీ బాలికల వసతిగృహం తనిఖీ

అనంతసాగరం: జిల్లాలోని బీసీ సంక్షేమ వసతి గృహాల్లో పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక ప్రణాళికతో చదివిస్తున్నట్లు జిల్లా బీసీ సాంఘీక సంక్షేమాధికారి వై వెంకటయ్య తెలిపారు. అనంతసాగరం మండలంలోని రేవూరు బీసీ బాలికల వసతి గృహాన్ని ఆదివారం అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీదేవితో కలసి తనిఖీ చేశారు. గతేడాది జిల్లాలో ఈవసతి గృహం నుంచి మొదటి ర్యాంకు సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ వార్డెన్ మల్లేశ్వరీని అభినందించారు.

టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం



కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు

ఆత్మకూరు, మార్చి 10 : రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అత్యధిక మెజార్టీ సాధించి అధికారంలోకి రావడం ఖాయమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తోడేటి వెంకటయ్య అన్నారు. ఆదివారం 14వ వార్డులో స్థానిక నేతలతో కలిసి బాబు షూరిటీ- భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వంటేరు మల్లికార్జున, పొన్నం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అధిష్ఠానం నిర్ణయం మేరకే నడుచుకుంటాం



ఉదయగిరి రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న ఏఎంసీ మాజీ చైర్మన్

ఉదయగిరి రూరల్, మార్చి 10: ఉదయగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు దిశా నిర్దేశంతో టీడీపీ అధిష్ఠానం నిర్ణయం మేరకే ముందుకెళతామని మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గంగిరెడ్డిపల్లి గ్రామంలోని తన నివాసంలో టీడీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ త్వరలో బొల్లినేనితో కలిసి కార్యకర్తల సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో అధిష్ఠానం నిర్ణయించిన వ్యక్తిని కలవడం జరుగుతుందన్నారు. మూడు పార్టీల పొత్తుతో వైసీపీ పతనం ప్రారంభమైందని, రాబోయేది ఉమ్మడి ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, ఓబులరెడ్డి, నరసింహా, గూడూరు వెంకటేశ్వరరావు, శ్రీరాములు, కప్పా శ్రీనివాసులు, సయ్యద్ నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

సీతారామపురం: మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం మండల సీనియర్ నాయకుల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, మండలంలో పార్టీ బలోపేతంపై చర్చించారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సూచనలతో మండలంలోని ప్రతి కార్యకర్త పనిచేసి ఎన్నికల్లో టిడిపి ఉదయగిరి నియోజకవర్గ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇన్‌చార్జి వెంగళశెట్టి వేంకటేశ్వర్లు, మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు, సీనియర్ నాయకులు వెంగళశెట్టి వెంకటయ్య, చింతల శ్రీనివాసులు, షేక్‌బాబు, జామవా, గౌస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంగంలో జనసేన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న జనసేన నేతలు

సంగం, మార్చి 10: మండలంలోని దువ్వూరుకు చెందిన ఎన్ఆర్ఐ చదలవాడ హరీష్‌రావు, మిథున దంపతులు ఆదివారం జనసేన పార్టీలో చేరిన సందర్భంగా సంగంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దువ్వూరు నుంచి సంగం వరకు మోటారు బైక్‌లు, ఆటోల ర్యాలీ నిర్వహించారు. అనంతరం సంగంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌చార్జి నలిశెట్టి శ్రీధర్ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో భానుకిరణ్, ఆనంద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీపీఆర్‌ను కలసిన సాగరం నేతలు



వీపీఆర్‌తో సాగరం నేతలు

అనంతసాగరం, మార్చి 10: టీడీపీ నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అనంతసాగరం టీడీపీ సీనియర్ నాయకుడు పాతపాటి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నేతలు ఆదివారం కలిశారు. అలాగే ఆత్మకూరు టీడీపీ నాయకుడు ఆనం రామనారాయణరెడ్డిని కలిసారు. రానున్న ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపిస్తామని పేర్కొన్నారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి : సీసీఎఫ్

ఉదయగిరి రూరల్, మార్చి 10: వేసవి దృష్ట్యా అడవులు అగ్నికి ఆహుతి కాకుండా అటవీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీసీఎఫ్ వై శ్రీనివాసులరెడ్డి సూచించారు. ఆదివారం స్థానిక అటవీ శాఖా కార్యాలయంలో అడవుల సంరక్షణపై సిబ్బందితో సమీక్షించడంతోపాటు ఉదయగిరి, దుత్తలూరు మండలాల్లో ప్లాంటేషన్‌లు, నర్సరీలను తనిఖీచేసి తగు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వేసవి కాలంలో అడవులు అగ్నికి అహుతి కాకుండా ముందస్తు చర్యలు చేపడతామన్నారు. అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న గ్రామాల్లో సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించడంతోపాటు దండోరా వేసి కరపత్రాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవన్నారు. అటవీ ప్రాంతాల్లో విద్యుత్ కంచెలు ఏర్పాటుచేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. జగనన్న భూహక్కు సర్వేలో భాగంగా రిజర్వు ఫారెస్టు సమీపంలో ఉన్న భూములు సర్వే చేసే సమయంలో అటవీ భూములు ఆక్రమణకు గురికాకుండా హద్దులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం సంబంధిత రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ డీఎఫ్‌వో మారుతీప్రసాద్, సబ్ డీఎఫ్‌వో రాజశేఖర్‌బాబు, రేంజ్ అధికారులు తుమ్మల ఉమామహేశ్వరరెడ్డి, హరి, డీఆర్వో శ్రీనివాసులు, ఎఫ్ఎస్‌వోలు, ఎఫ్‌బీవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

కావలి

కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

నేడు వాహనాల ర్యాలీ

లింగసముద్రం : టీడీపీ, జనసేన, బీజేపీల కూటమి గెలుపే లక్ష్యంగా సోమవారం కందుకూరు నుంచి వలేటివారిపాలెం, లింగసముద్రం, గుడ్లూరు, ఉలవపాడు మండలాల్లో వాహనాల ర్యాలీని జరుగుతుందని జనసేన మండల అధ్యక్షుడు అంగుళూరి నరసింహారావు ఓ ప్రకటనలో తెలిపారు.

నెలలో 5 రోజులే మంచినీటి సరఫరా!

- ఇప్పుడే ఇలా ఉంటే వేసవిలో పరిస్థితి ఏమిటి ?
- ఉలవపాడు ఎస్సీ, ఎస్టీ కాలనీలకు తప్పని నీటి ఎద్దడి



ఐదు ప్రాంతాలకు నీటి సరఫరా అయ్యే ట్యాంక్



కొల్లూరుపాడు పైపులైన్‌కు వేసిన డమ్మీ

ఉలవపాడు, మార్చి 10 : మండలకేంద్రమైన ఉలవపాడులో మంచి నీటి వనరులు సంవృద్ధిగా ఉన్నప్పటికీ ఎస్సీ, ఎస్టీ కాలనీలు, పాతూరు, తదితర ప్రాంతాలకు నెలకు 5 రోజులే మంచినీటి సరఫరా చేస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో రెండు, మూడు రోజులకొకసారి వంతున నెలకు 10 నుంచి 15 రోజులు నీటి సరఫరా జరిగేది. ప్రస్తుతం 6 రోజులకు ఒకసారి నీటి సరఫరా చేస్తున్నారు. ఇప్పుడే ఇలా ఉండే రానున్న వేసవిలో పరిస్థితి ఏమిటని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీంతో వేసవికి ముందే నీటి ఎద్దడి ఏర్పడి కష్టాలు తప్పడం లేదు. వివరాల మేరకు... ఉలవపాడు మేజర్ పంచాయతీలో సుమారు 15,000 మంది జనాభా ఉన్నారు. వీరికి తాగునీటి సరఫరాకు 3 ప్రాంతాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించారు. అందులో భాగంగా రెండు ఎస్సీ కాలనీలు, ఒక ఎస్టీ కాలనీ, పాతూరుకి నీటి సరఫరాకు 20 ఏళ్ల క్రితమే ఎస్టీ కాలనీ వద్ద ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించారు. అయితే దీనికి డైరెక్ట్ పంపింగ్ ద్వారా కాకుండా ట్యాంక్ పక్కనే ఉన్న సంపును నింపి అక్కడి నుంచి ట్యాంక్‌ను నింపిన తరువాత పైపులైన్ల ద్వారా నీటీ సరఫరా చేస్తారు. దీంతో అవకాశాన్ని బట్టి 2, 3 రోజులకొకసారి నీటి సరఫరా చేసేవారు. కాగా జలజీవన్ మిషన్ పథకం కింద సీహెచ్‌సీ పక్కన వరదాయమ్మ కాలనీ, డిగ్రీ కళాశాల వద్ద నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీ, కొల్లూరుపాడు ఎస్సీ కాలనీకి అదనంగా పైప్ లైన్లు వేసి ఆ ప్రాంతాలకు కూడా ఇదే ట్యాంకు నుంచి నీటిసరఫరా చేస్తున్నారు. దీంతో రోజుకొక ప్రాంతానికి నీటి సరఫరా చేయాల్సి రావడంతో ఒక ప్రాంతానికి నెలకు 5 రోజులే నీటి సరఫరా జరుగుతోంది. దీంతో రోజుల కొద్ది నీళ్ల కోసం కాలనీవాసులు ఎదురు చూడాల్సివస్తుందని వాపోతున్నారు.

ప్రత్యమ్నాయంపై దృష్టి పెట్టని అధికారులు, పాలకులు

గ్రామంలో ఎస్సీ, ఎస్టీ కాలనీలు, పాతూరు, వరదాయమ్మ నగర్ ప్రాంతాలకు జరుగుతున్న నీటి సరఫరాలో అంతరాయాన్ని అధిగమించేందుకు పాలకులు, అధికారులు ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడం లేదని ఆయా ప్రాంతాల ప్రజలు ఆరోపిస్తున్నారు. పైగా కొల్లూరుపాడు ఎస్సీ కాలనీ జగనన్న లేవుట్‌కు స్థానికంగా పైప్‌లైన్ కనెక్షన్ ఉన్నప్పటికీ ఉలవపాడు ట్యాంక్ నుంచి నూతన కనెక్షన్ ఇవ్వడంతో మరికొంత భారం పెరిగి నీటి సరఫరా ఇంకాస్త ఆలస్యం అవుతోందని, ఇప్పటికైనా ఎస్సీ, ఎస్టీ కాలనీలలో నీటి ఎద్దడిపై దృష్టి సారించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

- కొల్లూరుపాడు అరుంధతి కాలనీలో రెండు నెలలుగా వాటర్ పైప్‌లైన్ ఇసుక, మట్టితో నిండి నీరు రావడం లేదు. దళినాపై పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని స్థానికులు తెలిపారు. 4 రోజుల క్రితం కాలనీవాసుల ఒత్తిడి మేరకు సమస్య ఉన్న చోట పైప్‌లైన్ గాడితీసి డమ్మీ బిగించి ఇంక పట్టించుకోలేదు. దీంతో కాలనీలోని రెండు వీధులకు, ప్రభుత్వ పాఠశాలకు నీటి సరఫరా నిలిచిపోయి ఇబ్బంది పడుతున్నామని వాపోతున్నారు. సుమారు 300 మీటర్లు పైప్‌లైన్ కొత్తది వేస్తేగాని సమస్యకు పరిష్కారం లభించదని స్థానికులు తెలిపారు.

వైభవంగా మల్లన్న రథోత్సవం



రథోత్సవంలో భక్తులకు దర్శనమిస్తున్న మల్లన్న

కావలిటౌన్, మార్చి 10: కావలి పట్టణం పాతూరులోని ప్రాచీన శ్రీదుర్గా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం మల్లన్నకు రథోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు శశిగురుకుల్ పర్యవేక్షణలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో ఉదయం ప్రత్యేక అభిషేకాలు, హోమం పూజ లు, బలిహరణ, పల్లకీ సేవలు నిర్వహించారు. సాయం త్రం ఆలయ ప్రాంగణంలో భక్తిరజని కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజాకార్యక్రమాలు నిర్వహించారు. మల్లన్న రథంపై పట్టణ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అడుగడుగునా రథోత్సవానికి బ్రహ్మరథం పట్టారు.

గ్రామదేవతలకు చద్దులు, పొంగళ్లు



పోలేరమ్మకు పూజలు చేస్తున్న ఇంటూరి రాజేష్

కందుకూరు, మార్చి 10: స్థానిక పాతబస్టాండ్ సెంటర్‌లోని కందుకూరు గ్రామదేవతలు పోలేరమ్మ, మహాలక్ష్మమ్మలకు ధర్మకర్త దివి లింగయ్యనాయుడు ఆధ్వర్యంలో చద్దులు, వడపప్పు పానకం సమర్పించే కార్యక్రమం ఆదివారం శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. మహిళలు పెద్దసంఖ్యలో హాజరై చద్దులు, వడపప్పు, పానకం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీడీపీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈనెల 16 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, పట్టణ ప్రజలు తమ వీలును బట్టి అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేసుకోవాలని లింగయ్యనాయుడు తెలిపారు. ఈనెల 17న అంకమ్మకు పాలపొంగళ్లు సమర్పించే కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

'డీఎస్ఆర్'లో ఉచిత విద్యకు ప్రవేశ పరీక్ష



ప్రవేశ పరీక్షకు హాజరైన విద్యార్థులు

అల్లూరు, మార్చి 10 : దేవిరెడ్డి శారద చారిటబుల్ ట్రస్ట్‌లో ఉచిత విద్యకు ప్రైవేటు పాఠశాలల్లో ఐదో తరగతి చదివే విద్యార్థులకు ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు 156 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అడ్మిన్ మేనేజరు అనిల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 3న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు నిర్వహించామన్నారు. ట్రస్ట్ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించే విధంగా అన్ని రకాల చర్యలను ట్రస్ట్ అధినేత దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

పోలేరమ్మకు పూజలు



పోలేరమ్మకు పూజలు చేస్తున్న సునీల్, ఏటుకూరి

జలదంకి, మార్చి 10: ఉదయగిరి టీడీపీ అభ్యర్థిగా కాకర్ల సురేష్‌కు పార్టీ అధినేత చంద్రబాబునాయుడు మొదటి జాబితాలోనే చోటు కల్పించడంతో కాకర్ల అభిమాని మెకానికల్ ఇంజనీర్ ఏటుకూరి మల్లేష్‌నాయుడు ఆయన స్వగ్రామమైన మండలంలోని గోపన్నపాలెంలోని పోలేరమ్మగుడిలో ఆదివారం ప్రత్యేక పూజలు చేసి మొక్కుతీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాకర్ల సురేష్ సోదరుడు సునీల్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మల్లేష్‌నాయుడు 101 టెంకాయలు అమ్మవారికి అందజేసి కాకర్ల అభిమానులతో కొట్టించారు. ఈ కార్యక్రమంలో అంబటి హరిప్రసాద్‌నాయుడు, స్వర్ణ కొండపనాయుడు, గొట్టిపాటి మనోజ్, కాసు చెంచునాయుడు, ముచ్చాల మధుసూదనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన, బీజేపీల కలయిక చరిత్రాత్మకం : కావ్య



టీడీపీలో చేరిన వారితో కావ్య కృష్ణారెడ్డి

కావలి, మార్చి 10: టీడీపీ, జనసేన, బీజేపీల కలయిక చరిత్రాత్మకమైనదని కావలి టీడీపీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. ముసునూరులోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కలయికతో రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమన్నారు. రాష్ట్రంలో నెలకొన్న క్లిష్ట పరిస్థితుల నేపథ్యంలో వైసీపీ నిరంకుశపాలనను తుదముట్టించేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ క్రిషోర్, కొమరా రమణయ్య, బిట్రగుంట శివప్రసాద్, జనసేన నేత రిషికేష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో పలువురు చేరిక : కావలి పట్టణంలోని పాతూరు, 35 వార్డు వైకుంఠపురంకు చెందిన వివిధ పార్టీల నేతలు పలువురు స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆదివారం టీడీపీలో చేరగా వారికి ఇన్‌చార్జి కావ్యక్రిష్ణారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పీఎస్సార్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ ముఖ్య అనుచరుడు గుంజి ప్రసన్నకుమార్, బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు బాలు యాదవ్, వైసీపీకి చెందిన విజయమ్మ, సుశీలమ్మ, మల్లి, మురళి, సూరి, వెంకటేష్, యనమల రవి, హజరత్ నాయుడు, గుంజి ప్రభాకర్, కృష్ణ తదితరులు పార్టీలో చేరారు. అలాగే కావలి ఎమ్మెల్యే సొంతగడ్డ అయిన పాతూరుకు చెందిన వైసీపీ నాయకులు శనివారం రాత్రి కృష్ణుడి బొమ్మ వద్ద జరిగిన కార్యక్రమంలో టీడీపీలో చేరారు. రైతుసంఘం అధ్యక్షుడు, ప్రముఖ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ రామిరెడ్డి కృష్ణారెడ్డి, కావలి పెద్ద చెరువు మాజీ డైరెక్టర్ వాకా శ్రీనివాసులురెడ్డి, అమ్ములూరు రఘురామిరెడ్డి, కంసాని శ్రీకాంత్, బొంత సురేష్, కొర్సుపాటి రవీంద్రరెడ్డి, వాకా చంద్రారెడ్డి, వింత నారపరెడ్డి, గొడ్డేటి శ్రీనివాసులు, పవన్ తదితరులు టీడీపీలో చేరగా వారికి ఇన్‌చార్జి కృష్ణారెడ్డి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు.

జగన్ నైజమే దోపిడీలు, మోసాలు : ఇంటూరి



కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాగేశ్వరరావు

కందుకూరు, మార్చి 10: తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని వేలకోట్లు దోచుకున్న జగన్ 16 నెలలు జైల్లో ఉండివచ్చినా ఏమాత్రం మార్పురాకుండా ఈ ఐదేళ్లు కూడా అదే దోపిడీని కొనసాగించి రాష్ట్రాన్ని అధోగతిపాల్జేశాడని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. పట్టణంలోని 31వ వార్డు పరిధిలోని నాంచారమ్మ కాలనీలో ఆదివారం శంఖారావం కార్యక్రమంలో భాగంగా పార్టీ మినీమేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తూ ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దామా మల్లేశ్వరరావు, ముచ్చు శ్రీను, అత్తంటి శివకృష్ణ, గుత్తా శ్రీనివాసులు, అంబటి శ్రీనివాసులు, నల్లబోతుల మురళీ, తదితరులు పాల్గొన్నారు. అలాగే కోర్టు సెంటర్, 60 అడుగుల రోడ్డు ప్రాంతాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆదివారం రాత్రి టీడీపీ ఒంగోలు పార్లమెంటు అధ్యక్షుడు డాక్టరు నూకసాని బాలాజీ పాల్గొన్నారు.

మహిళా దినోత్సవంలో ఇంటూరి

పట్టణంలోని జనార్థనస్వామి కళ్యాణ మండపంలో ఆదివారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకల్లో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అసాధ్యాన్ని సుసాధ్యం చేయగల శక్తి మహిళలకే ఉందని, ఓవైపు కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూనే మరోవైపు వివిధ వృత్తులలో అద్భుతాలు సాధించటం మహిళలకే చెల్లిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి, యూటీఎఫ్, సీఐటీయూ, ఐద్వా కమిటీల్లోని మహిళలు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలేకు ఘన నివాళి



సావిత్రీబాయికి నివాళులర్పిస్తున్న మహిళలు

కావలి, మార్చి 10: సావిత్రీబాయి పూలే వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ముసునూరులో ఉన్న టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య మాట్లాడుతూ స్త్రీ విద్యావంతురాలు అయినప్పుడే ఆ కుటుంబం వృద్ధి చెందుతోందని, సమాజం అభివృద్ధి చెందుతోందని తెలిపిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అన్నారు. మొదటి మహిళా ఉపాధ్యాయినిగా స్త్రీ విద్య కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తిరువీధి ప్రసాద్, గుండ్లపల్లి శివాజీ యాదవ్, కొల్లూరు అశ్వనీ, పసుపులేటి పద్మావతి, గుర్రం అనురాధ, కట్టమూరి శ్రీదేవి, రాధమ్మ, షేక్ అయేషా, షబానా తదితరులు పాల్గొన్నారు.

మహిళా చైతన్యంతోనే సమాజాభివృద్ధి



మాట్లాడుతున్న యూటీఎఫ్ నేత సుమకుమారి

కావలిటౌన్, మార్చి 10: మహిళా చైతన్యంతోనే సమాజాభివృద్ధి సాధ్యమని యూటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు సుమకుమారి పేర్కొన్నారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం కోర్టు వెనుక వీధిలోని కల్యాణ మండపంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఆ సంఘం జిల్లా నాయకులు కల్యాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సుమకుమారితో పాటు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. సుమకుమారి మాట్లాడుతూ ప్రపంచంలోని ప్రతి మహిళ చైతన్యవంతులు కావాలన్నదే మహిళా దినోత్సవ ఉద్దేశ్యమన్నారు. సావిత్రబాయు పూలే మహిళలకు ఆదర్శమని, బాలికా విద్య కోసం అమె ఎనలేని కృషి చేశారన్నారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలిచ్చి అధికారంలోకొచ్చాక విస్మరించారని, టీడీపీ ప్రభుత్వం రావడం ఖాయమని సమస్యలన్నీ పరిష్కారమవుతాయన్న ధీమా వ్యక్తం చేశారు. సుభద్రాదేవి, సీ శారద, యుటీఎఫ్ జిల్లా కార్యదర్శులు మాధవరావు, భారతి, జిల్లా నేతలు లక్ష్మి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

వెంకటాచలం, మార్చి 10 : మండలంలోని సర్వేపల్లి, ఇస్కపాళెం, జోసఫ్‌పేట, తిక్కవరప్పాడు, గొట్లపాళెం గ్రామాల్లో ఆదివారం శివరాత్రి పండుగను పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం - ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక నెల్లూరు కమిటీ ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు డి సురమౌళి, సభ్యులు లీలావతి, హారిక, మహేంద్ర, అఖిల పాల్గొన్నారు.

గొలగమూడిలో ఉచిత వైద్య శిబిరం

వెంకటాచలం, మార్చి 10: మండలంలోని గొలగమూడి భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి ఆశ్రమ ఆసుపత్రిలో ఆదివారం నెల్లూరు మాగుంట లేఅవుట్ ప్రాంతానికి చెందిన ఎనెల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారి సౌజన్యంతో గుండెకు సంబంధించి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్, గుండె వైద్యనిపుణులు డాక్టర్ కులారి నాగేంద్రప్రసాద్, నెల్లూరు ఏసీఎస్ఆర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ కుంకాల లావణ్య వైద్యసేవలు అందించారు. ఆశ్రమ ఈవో బాలసుబ్రహ్మణ్యం వైద్యశిబిరాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎనెల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి చైర్మన్ కుంకాల దశరథ నాగేంద్రప్రసాద్, టీడీపీ మండలాధ్యక్షుడు గుమ్మడి రాజాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న యువకుడు, సర్టిఫికెట్ అందజేస్తున్న దాతలు

బుచ్చిరెడ్డిపాళెం: బుచ్చిరెడ్డిపాళెంలోని పద్మావతి కళ్యాణ మండపంలో చిరంజీవి, పవన్ కల్యాణ యూత్ ఆధ్వర్యంలో రామ్‌చరణ్ తేజ్ జన్మదినం సందర్భంగా ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు వైరవి కుమార్, యువత అధ్యక్షుడు మా ర్కెట్ సురేష్, పవన్ కళ్యాణ్ యువత అధ్య క్షుడు హరికుమార్‌రెడ్డి, కోవూరు నియోజకవర్గంలోని జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి : సీసీఎఫ్

ఉదయగిరి రూరల్, మార్చి 10: వేసవి దృష్ట్యా అడవులు అగ్నికి ఆహుతి కాకుండా అటవీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీసీఎఫ్ వై శ్రీనివాసులరెడ్డి సూచించారు. ఆదివారం స్థానిక అటవీ శాఖా కార్యాలయంలో అడవుల సంరక్షణపై సిబ్బందితో సమీక్షించడంతోపాటు ఉదయగిరి, దుత్తలూరు మండలాల్లో ప్లాంటేషన్‌లు, నర్సరీలను తనిఖీచేసి తగు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వేసవి కాలంలో అడవులు అగ్నికి ఆహుతి కాకుండా ముందస్తు చర్యలు చేపడతామన్నారు. అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న గ్రామాల్లో సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించడంతోపాటు దండోరా వేసి కరపత్రాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవన్నారు. అటవీ ప్రాంతాల్లో విద్యుత్ కంచెలు ఏర్పాటుచేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. జగనన్న భూహక్కు సర్వేలో భాగంగా రిజర్వు ఫారెస్టు సమీపంలో ఉన్న భూములు సర్వే చేసే సమయంలో అటవీ భూములు అక్రమణకు గురికాకుండా హద్దులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం సంబంధిత రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ డీఎఫ్‌వో మారుతీ ప్రసాద్, సబ్ డీఎఫ్‌వో రాజశేఖర్ బాబు, రేంజ్ అధికారులు తుమ్మల ఉమామహేశ్వర రరెడ్డి, హరి, డీఆర్వో శ్రీనివాసులు, ఎఫ్ఎస్‌వోలు, ఎఫ్‌బీవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

కమనీయం ఆది దంపతుల కల్యాణం



కల్యాణ వేదికపై ఉత్సవమూర్తులు

పొదలకూరు, మార్చి 10 : పట్టణం లోని పురాతన శివాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆది దంపతుల కల్యాణం కమనీయంగా జరిగింది. ఆలయంలోని ప్రత్యేక వేదికపై కామాక్షి తాయికి రామలింగేశ్వరుడి మాంగల్యధారణ కార్యక్రమం అర్చకులు నిర్వహించారు. అనంతరం స్వామివారిని గజవాహనంపై ఊరేగించారు. ఈ కల్యాణోత్సవానికి ఉభయకర్తలుగా మండలంలోని ఆర్యవైశ్య సంఘం వారు వ్యవహరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పెంచలవరప్రసాద్, నిర్వాహకులు చొప్పా వెంకటేశ్వర్లు, ప్రధాన అర్చకులు ప్రసాద్‌స్వామి, పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు. ఆదివారం రాత్రి పారువేట కార్యక్రమాన్ని లింగంపల్లి గ్రామస్థులు నిర్వహించారు. కాగా, 50 ఏళ్లుగా శివపార్వతుల కల్యాణాన్ని క్రమం తప్పకుండా నిర్వహించిన శివాలయ ప్రధాన అర్చకులు పీబీఎస్వీ ప్రసాద్‌స్వామి దంపతులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

కమనీయం కళ్యాణ వేంకటేశ్వరుడి కల్యాణం



కల్యాణ వేదికపై కొలువుదీరిన శ్రీదేవి, భూదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వరుడు

బుచ్చిరెడ్డి పాళెం, మార్చి 10: బుచ్చిరెడ్డిపాళెం రామకృష్ణనగర్‌లో కొలువైవున్న కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీదేవి, భూదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వరుడి కల్యాణం కమనీయంగా జరిగింది. ముందుగా ఆలయ పండితులు స్వామి, అమ్మవార్లను ఆచార సంప్రదాయాలతో కల్యాణ వేదికమీద కొలువుదీర్చి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమానికి పుట్టా లక్ష్మీసుబ్రహ్మణ్యంనాయుడు, లక్ష్మీకాంతమ్మ దంపతులు, ప్రదీప్, గోపీకుమారి, రావులపల్లి హరీష్‌బాబు, ప్రతిమ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ పర్యవేక్షించారు. కాగా రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతులు వేంకటేశ్వరుడి కల్యాణోత్సవంలో పాల్గొని తిలకించారు. వారికి కమిటీ చైర్మన్ కేశవరావు, సభ్యులు, తదితరులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వేమిరెడ్డి దంపతుల గోత్రనామాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేసి పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఆశీర్వాదాలు అందజేశారు. వారి వెంట టీడీపీ నాయకులు దుగ్గిశెట్టి హరనాథ్ , చెంబేటి ప్రసాద్, తదితరులున్నారు.

వైసీపీ పాలనతో రాష్ట్రం సర్వనాశనం

● మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

మనుబోలు, మార్చి 10 : వైసీపీ ప్రభుత్వంతో రాష్ట్రం అన్ని విధాలుగా సర్వ నాశనమైందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి విమర్శించారు. మండ లంలోని ఎల్‌ఎన్‌పురం గ్రామంలో ఆదివారం సాయంత్రం బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పలువురు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభు త్వం ఆర్టీసీ, కరెంటు ఛార్జీలు పెద్దఎత్తున పెంచిందన్నారు. మంత్రి కాకాణి నీచమైన భాష వాడుతున్నారని, అన్నింటినీ సర్వేపల్లి ప్రజలు గమనిస్తున్నారన్నారు. మనుబోలు మండలంలో కాకాణికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. కార్యక్రమంలో గాలి రామకృష్ణారెడ్డి, పొన్నూరు రామకృష్ణయ్య, మధునాయుడు, కృష్ణమనాయుడు, సర్పంచ్ సునీల్, చల్లగిరి చిట్టిబాబు, పచ్చిపాల రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఈఐఎల్‌కు గోల్డెన్ అవార్డు

● సీఈవో రాఘవ త్రివేది



అవార్డు అందుకుంటున్న కంపెనీ యాజమాన్యం

తోటపల్లి గూడూరు, మార్చి 10: భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విశిష్ట గుర్తింపు పొందిన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ విద్యుత్ కంపెనీకి గోల్డెన్ అవార్డు రావడం సంతోషంగా ఉందని సీఈవో రాఘవ త్రివేది అన్నారు. అనంతరం సీఈవో మాట్లాడుతూ శనివారం విజయవాడలో ఇండస్ట్రియల్ సేఫ్టీ ఎక్సలెన్స్ అవార్డు 2023 సంవత్సరానికి సంబంధించి కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) వారు గోల్డెన్ అవార్డు అందజేశారని తెలిపారు. కంపెనీ తరపున ఓ అండ్‌ఎం హెడ్ సునీల్‌కుమార్ గుప్తా, హెచ్ఎస్ఈ పవన్‌కుమార్‌రావు పురస్కారాన్ని అందుకున్నారు.

గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్థనలు

ఇందుకూరుపేట: మండలంలోని పల్లెపాడు పినాకినీ సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో ఆశ్రమ కో కన్వీనర్ నెల్లూరు రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సర్వమత ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ, పొణక కనకమ్మ విగ్రహాలకు డైట్ కళాశాల విద్యార్థి నందకుమార్ ఖాదీ వస్త్రాలు, నూలు మాలలు సమర్పించారు. అనంతరం కమిటీ సభ్యు లు గంపల మంజుల స్కూ ల్ విద్యార్థులకు గాంధీ జీవిత విశేషాలు గురించి వివరించారు. దార్ల సుబ్రహ్మణ్యం, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రవేశ పరీక్ష



తల్లిదండ్రులతో వాగ్వాదం చేస్తున్న వాచ్‌మన్‌లు

తోటపల్లిగూడూరు, మార్చి 10 : మండలంలోని కోడూరు అంబేడ్కర్ బాలికల గురుకుల కళాశాలలో ఆదివారం 5వ తరగతి, ఇంటర్ ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ తెలిపారు. అయితే ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో పరీక్షా కేంద్రానికి ఆలస్యంగా రావడంతో విద్యార్థుల తల్లిదండ్రులపై వాచ్‌మన్‌లు దురుసుగా ప్రవర్తించడంతో కళాశాల యాజమాన్యంపై అసహనం వ్యక్తం చేశారు. అంతేగాక ఐదో తరగతి ప్రవేశ పరీక్షకు వచ్చిన విద్యార్థులకు ఆధార్‌కార్డు తప్పనిసరి అనడంతో కళాశాల నుంచి కనీసం సమాచారం కూడా అందించలేదని పలువురు విమర్శించారు.

రొటీన్ వ్యాక్సిన్‌కు మంగళం

బుచ్చిరెడ్డిపాళెం,మార్చి10: జాతీయ ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా ప్రతినెలలో మూడు బుధ, శనివారాల్లో వేయాల్సిన వ్యాధి నిరోధక టీకాలను ఈనెల 2న చిన్నారులకు వేయలేదు. మండలంలోని రేబాలకు చెందిన ఓ వ్యక్తి 1902 నంబరు ద్వారా స్పందనకు ఫిర్యాదు చేశారు. దీంతో 2వతేదీకి బదులుగా 5వతేదీన చిన్నారులకు టీకాలు వేశారు. 4రోజులు ఆలస్యంగా టీకాలు వేయడంపై ఏఎన్ఎంలను తల్లిదండ్రులు నిలదీశారు. దీంతో ఈ విషయం ఆదివారం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ ఘటన జొన్నవాడ పీహెచ్‌సీ పరిధిలో చోటుచేసుకుంది.

మతతత్వ రాజకీయాలను వ్యతిరేకించాలి

రాపూరు(డక్కిలి): మహిళా హక్కులను కాలరాస్తూ దాడులు, హింసను ప్రేరేపిస్తున్న మతతత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యదర్శి కొండమ్మ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక హిందూ పాఠశాలలో జరిగిన మహిళా దినోత్సవ సభలో ఆమె మాట్లాడుతూ మహిళలను గౌరవిస్తామని చెప్పిన పాలకులు వారికి రక్షణ కల్పించడం లేదని ఆరోపించారు. పాలకులు ప్రజాకర్షణ పథకాలతో తాత్కాలిక ప్రయోజనం కల్పించి ఓట్లు దండుకొంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యదర్శి రత్నమ్మ, రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి సునీత, సుబ్బరాయుడు, రాజమ్మ, చిన్నక్క, పిచ్చమ్మ, నీలమ్మ, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యదర్శి కొండమ్మ

కూటమికి మద్దతివ్వండి

● ప్రజాసేవకే రాజకీయాల్లోకి.. : మాజీ మంత్రి నారాయణ



ఆత్మీయ సమావేశంలో వేమిరెడ్డి, నారాయణ తదితరులు

నెల్లూరు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి) : రానున్న ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమికి మద్దతిచ్చి తనను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంపీగా గెలిపించాలని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థి పొంగూరు నారాయణ కోరారు. ఆ తర్వాత అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆదివారం నగరంలోని ఓ కల్యాణ మండపంలో ఆర్య వైశ్యులతో, అనంతరం పద్మశాలీలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 1993 నుంచి చంద్రబాబుతో సాన్నిహిత్యం ఉందని, 1997-99 వరకు నారా లోకేష్‌కు చదువు చెప్పానని ఈ సందర్భంగా నారాయణ గుర్తు చేసుకున్నారు. పుట్టిన గడ్డకు ఏదో ఒకటి చేయాలన్న తపనతో మంత్రిగా రూ.వేల కోట్లతో నెల్లూరు నగరాన్ని అభి వృద్ధి చేశానన్నారు. కాగా, నగరంలోని 3, 42వ డివిజన్లలో జరిగిన బాబు ష్యూ రిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో నారాయణ సతీమణి రమాదేవి పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు.

విద్యార్థులకు ఉపకారవేతనాలు

అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్(ఆప్త) సేవలు ప్రశంసనీయమని నారాయణ కొనియాడారు. ఆప్త సౌజన్యంతో సత్యసాయి విద్యాసంస్థల అధినేత చామకూరు హరిగోపాల్ ఆధ్వర్యంలో బలిజ కుల విద్యార్థులకు స్కాలర్‌షిప్ పంపిణీ కార్యక్రమం ఆదివారం నగరంలోని నారాయణ క్యాంపు కార్యాలయంలో జరిగింది. 19 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.18,500 చొప్పున అందజేశారు. నారాయణ సతీమణి రమాదేవి, బలిజ ఐక్య వేదిక అధ్యక్షుడు తేలపల్లి రాఘవయ్య, విశ్రాంత డీఎఫ్‌వో కొట్టే ప్రభాకర్‌రావు, దూది వెంకటరమణయ్య చేతుల మీదుగా స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు.

టీడీపీలో భారీగా చేరికలు

నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీలో ఆదివారం భారీగా చేరికలు జరిగాయి. రూరల్ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. 31వ డివిజన్ శ్రీలంక కాలనీకి చెందిన సెల్వకుమార్, విజయప్రసాద్, వారి అనుచరులు టీడీపీలో చేరారు. 22వ డివిజన్ బీవీ నగర్‌కు చెందిన డాక్టర్ రాచుపల్లి మనోజ్‌కుమార్, డాక్టర్ రాపూరు శశికుమార్, ఆర్ గురురాజా, ఓబిలి రవికుమార్, వారి అనుచరులు భారీ సంఖ్యలో టీడీపీ కండువా కప్పుకున్నారు. సౌత్‌మోపూరు గ్రామానికి చెందిన గుండబోయిన కృష్ణయ్య, మందల మస్తానయ్య, ఆరెద్దుల రమణయ్య, షేక్ జిలానీ, కండే అశోక్, తుల్లూరు కిషోర్, బెల్లంకొండ ప్రసాద్, జానా మహేష్, వారి అనుచరులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ రానున్నది టీడీపీ-జనసేన-బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కిలారి వెంకటస్వామి నాయుడు, కంటే సాయిబాబా, యోగానందం, కేవీ సుబ్బరాజు, పముజుల ప్రదీప్, కొండలరావు తదితరులు పాల్గొన్నారు. కాగా, కోడూరుపాడు, గమళ్లపాలెం, హరిజనవాడ, పాత గిరిజనకాలనీ, కిసాన్‌నగర్, కల్కికాలనీ ప్రాంతాల్లో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సతీమణి సుజితమ్మ, కుమార్తెలు హైందవి, వైష్ణవి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

వీపీఆర్‌కు మద్దతు

నెల్లూరు(హరనాథపురం): వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి నెల్లూరు హబ్ అధినేత అరవింద్‌రెడ్డి మద్దతు తెలిపారు. ఆదివారం తన అనుచరులతో ర్యాలీగా వీపీఆర్ నివాసానికి వెళ్లి శాలువాతో సత్కరించారు. ఎన్నికల్లో వీపీఆర్ వీపీఆర్ విజయానికి కృషి చేస్తానని చెప్పారు.

ఉమ్మడి అభ్యర్థుల గెలుపే లక్ష్యం : సుజయ్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): త్వరలో జరగనున్న ఎన్నికల్లో జనసేన-తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని జనసేన పార్టీ నగర అధ్యక్షు డు సుజయ్‌బాబు పిలుపునిచ్చారు. నగరంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం నగర కమిటీ, డివిజన్ ఇన్‌చార్జులు, ముఖ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ నిర్ణయానికి కట్టుబడి ఉందామని, ఉమ్మడి అభ్యర్థుల విజయానికి కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ అలియా, కలువాయి సుధీర్, అజయ్‌బాబు, కాంతర్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపే ధ్యేయంగా పనిచేద్దాం

నెల్లూరు (వైద్యం) : వచ్చే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం నగరంలోని 49, 50 డివిజన్లలో మాజీ మంత్రి నారాయణతో కలిసి ఆయన పర్యటించారు. ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా నారాయణను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నారాయణ మాట్లాడుతూ వేమిరెడ్డి, తాను రాజకీయాలలోకి వచ్చింది డబ్బు సంపాదించుకోడానికి కాదన్నారు. ప్రజలకు సేవ చేయటానికే వచ్చామని స్పష్టం చేశారు. నెల్లూరు సిటీని నెంబర్-1గా తీర్చిదిద్దటమే తన లక్ష్యమన్నారు. అనంతరం పలువురు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి వేమిరెడ్డి, నారాయణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

సద్గురువుతో ఆత్మజ్ఞానం



ప్రవచనం చేస్తున్న గిరిజాలక్ష్మి

నెల్లూరు (సాంస్కృతికం), మార్చి 10 : ఏది నిత్యం, ఏది శాశ్వతం, ఆత్మ ఏది.. అనాత్మ ఏది అనే వివక్షణతో మానవులు జీవించాలని, అలాంటి ఆత్మ జ్ఞానం పొందాలంటే సద్గురువును ఆశ్రయించాలని వేద సంస్కృత కళాశాల విశ్రాంత ఉపన్యాసకురాలు గిరిజాలక్ష్మి తెలిపారు. ఆదిశంకా రాచార్యులు రచించిన వివేక చూడామణి గ్రంథంపై ఆదివారం పొగతోటలోని ఆదిశంకర ధ్యాన మందిరంలో ఆమె ప్రవచించారు. గురు శిష్యుల బంధాన్ని శంకరాచార్యులు వివేక చూడామణిలో తెలిపారంటూ అందులోని సారాంశాన్ని వివరించారు. ఈ సభను ధ్యాన మందిరం మేనేజింగ్ ట్రస్టీ చక్రాల ఆనందకుమార్ పర్యవేక్షించా రు. మేనేజరు చక్రాల లక్ష్మీనరసింహం, తంగిరాల శ్రీకాంత్, అన్నవరం సత్యనారాయణ, తూమూ లూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉత్సాహంగా మహిళా దినోత్సవం



నారీ మహిళా శక్తి అవార్డు గ్రహీతలు

నెల్లూరు (సాంస్కృతికం), మార్చి 10 : జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆదివారం ఆ సంఘం కార్యాలయంలో మహిళా దినోత్స వం ఉత్సాహంగా జరిగింది. మహి ళలకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు. కేక్ కట్ చేసి పోటీ ల విజేతలకు బహుమతులు అందజేశారు. 38వ డివిజన్ కార్పొ రేటర్ దాసరి అమృత, కర్ల సుజా త, కర్ల రేఖ, డాక్టర్ కర్ల ఉదయ కీర్తి అతిథులుగా పాల్గొన్నారు. దేవాంగ సంక్షేమ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు బండ్ల హైమావతి, కార్యదర్శి సజ్జ నవోదయ, ప్రధాన కార్యదర్శి నాప ప్రశాంతి, సంఘం అధ్యక్షుడు డాక్ట ర్ మన్నెం సతీష్, అసోసియేట్ అధ్యక్షుడు వెంకట్ సురేష్, ప్రధాన కార్యదర్శి పముజుల కోశాధికా రి, కొండా మాధవయ్య తదితరులు పాల్గొన్నారు.

● సృజన సాహిత్య సంస్థ పురమందిరంలో మహిళా దినోత్సవం నిర్వహించింది. కరాటే మాస్టర్ ఆదినారాయణ శిష్య బృందం కరాటే, యోగా విన్యాసాలు ప్రదర్శించారు. నందికేశ్వర కూచిపూడి నృత్య కళాక్షేత్రం విద్యార్థులు శాస్త్రీయ నృత్యాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రియల్టర్ కే శిరీష చౌదరికి, 14 మంది వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలకు మహిళాశక్తి అవార్డులు ప్రదానం చశారు. శివకుమార్‌రెడ్డి, సుజాతరెడ్డి, సబ్‌రిజిస్ట్రార్ ప్రసన్నలక్ష్మి, హిమబిందు రెడ్డి, పేరూరి ప్రదీప్, దేశ చైర్‌పర్సన్ అరుణ, సృజన సాహిత్య సంస్థ అధినేత దగ్గుపాటి రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

● పొదలకూరురోడ్డు జడ్పీ హైస్కూల్‌లో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం జరిగింది. వాకర్స్ సంఘంలో 50 మంది మహిళా సభ్యులను ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ప్రియాంక, ఎంఆర్ నాయుడు, గౌరవాధ్యక్షుడు సీహెచ్ భాస్కర్‌రెడ్డి, అధ్యక్షుడు ఎం సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి ఖాజామస్తాన్, ఎన్ బలరామయ్య నాయుడు, ఎ.జయప్రకాష్, రసూల్, తదితరులు పాల్గొన్నారు.

పురస్కార గ్రహీతలకు సత్కారం



ఎంఈవో శ్రీనివాసులును సన్మానిస్తున్న నాయకులు

నెల్లూరు(హరనాథపురం), మార్చి 10 : ఉత్తమసేవా పురస్కారాలు అందుకున్న రాపూరు ఎంఈవోలు గుండవోలు శ్రీనివాసులు, సుధీర్‌కుమార్ సన్మాన సభ ఆదివారం నగరంలోని జెట్టి శేషారెడ్డి భవన్‌లో జరిగింది. ఇకపై ఏటా ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న ఎంఈవోలను సన్మానిస్తామని ఎస్టీ ఎంప్లాయిస్ సంక్షేమ సంఘం నాయకుడు జీ పెంచలయ్య తెలిపారు. కార్యక్రమంలో రాపూరు మండల ఎస్టీ ఎంప్లాయిస్ సంక్షేమ సంఘం నాయకులు నరసయ్య, పెంచలయ్య, ఆర్ శ్రీనివాసులు, ఆర్. సుబ్రహ్మణ్యం, ఎం శ్రీనివాసులు, సురేషన్ తదితరులు పాల్గొన్నారు.

73 మంది విద్యార్థులకు రూ.4లక్షల సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న డాక్టర్ అజయ్‌కుమార్

నెల్లూరు (సాంస్కృతికం) మార్చి 10 : నగరంలోని టీవీఎస్ కల్యాణ సదన్ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం 73 మంది బ్రాహ్మణ విద్యార్థులకు రూ.4లక్షల ప్రోత్సాహకాలు అందజేశారు ఈ కార్యక్రమం టీవీఎస్ కళ్యాణ సదన్‌లో జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ సర్వేపల్లి అజయ్‌కుమార్ హాజరయ్యారు. ప్రోత్సాహకాలు అందుకున్న విద్యార్థులు బాగా చదువుకోవాలని, ఉపాధి పొందిన తర్వాత మరి కొంత మంది బ్రాహ్మణ విద్యార్థులకు ఉపయోగపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్యాణ సదన్ మేనేజింగ్ ట్రస్టీ ఫణిరత్నం, ట్రస్టీలు, దాతలు పాల్గొన్నారు.

రేపు కర్పూరీ ఠాకూర్ 'అవార్డు' సభ

నెల్లూరు(హరనాథపురం); మార్చి 10 : బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న అవార్డు వచ్చినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం ప్రత్యేక సభ నిర్వహి స్తున్నట్లు కర్పూరీ ఠాకూర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు వీ రామచంద్రమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమం నెల్లూరు టౌనుహాలులో మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుందని చెప్పారు. ఆదివారం నగరంలోని ఓ హోటల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. కర్పూరీ ఠాకూర్ బిహార్ అంబేడ్కర్‌గా బడుగు బలహీన వర్గాలకు ఎనలేని సేవ చేశారని కొనియాడారు. సభకు శాంతి భద్రతల ఏఐజీ ఎం రవీంద్రనాథ్ బాబు, ప్రముఖ కవి, సాహితీ విమర్శకుడు ఇంటూరి లక్ష్మీనరసయ్య హాజరవుతారని తెలిపారు. సభ బ్రోచర్లను ఆవిష్కరించారు. విలేకరుల సమావేశంలో ఫౌండేషన్ జిల్లా కార్యదర్శి కందుకూరు శ్రీకుమార్, డాక్టర్ కాకాణి మాల్యాద్రి, వీఎల్ నారాయణరావు, గిరి తదితరులు పాల్గొన్నారు.

20 నుంచి రంగడి బ్రహ్మోత్సవాలు

నెల్లూరు (సాంస్కృతికం), మార్చి 10 : నగరంలోని తల్పగిరి రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 20 నుంచి 31 వరకు వైభవంగా జరుగుతాయని ఆలయ ఈవో డీ వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 20వతేదీ అంకురార్పణ, 21 ఉదయం 4గంటలకు ధ్వజారోహణం, రాత్రి శేషవాహనం, 22ఉదయం సూర్యప్రభ, రాత్రి హంస వాహన సేవ జరుగుతాయన్నారు. 23వతేదీ ఉదయం సింహ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 24 ఉదయం పల్లకీ సేవ, రాత్రి హనుమంతసేవ, 25 మోహినీ అవతారం, రాత్రి బంగారు గరుడసేవ, సాయంత్రం ప్రత్యేక పూలంగి సేవ, 27వ తేదీ రథోత్సవం జరుగుతాయని తెలిపారు.

టీడీపీకి ఓటేస్తే అభివృద్ధికి వేసినట్లే

● టీడీపీ నేత అబ్దుల్ అజీజ్



మహిళతో మాట్లాడుతున్న అజీజ్

నెల్లూరు(వ్యవసాయం), మార్చి 10 : తెలుగుదేశం పార్టీకి ఓటేస్తే అభివృద్ధికి ఓటేసినట్లేనని టీడీపీ నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. నగరంలోని 54వ డివిజన్ మన్సూర్‌నగర్‌లో ఆదివారం బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తాను మేయర్‌గా, నారాయణ మంత్రిగా నగరాన్ని అభివృద్ధి చేశామని చెప్పారు. అలాంటి అభివృద్ధి తిరిగి జరగాలన్నా, ప్రజల జీవితాలు మారాలన్నా టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జహీర్‌బాషా, షాహిద్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు. కాగా, అజీజ్‌తో రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆదివారం హరనాథపురంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ కూడా పాల్గొన్నారు.

కొండమీద తట్టల కుంభకోణం

ప్రపంచంలోనే సంపన్నదేవుడైన శ్రీనివాసుడు కొలువైన తిరుమల కొండ అధికార నేతలకు బంగారు బాతులా మారింది. మరీ ఎన్నికల వేళ ఖర్చుల కోసం అందినకాడికి దండుకుంటున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. తాజాగా తట్ట లైసెన్సుల పునరుద్ధరణ, స్థల మార్పిడి పేరుతో కోట్ల రూపాయలు వెనకేసుకున్నారనే విమర్శలు జోరుగా సాగుతున్నాయి. గత నెల 26న జరిగిన టీటీడీ పాలక మండలి సమావేశంలో నిర్ణయం తీసేసుకున్నా, ఇప్పటికీ బయటకు వెల్లడించకపోవడంతో అనుమానాలు మరింత పెరుగుతున్నాయి.

- తిరుపతి, ఆంధ్రజ్యోతి



తిరుమలలో 152 తట్ట లైసెన్సులు పునరుద్ధరించడానికి, ఒక చోట నుంచి మరో చోటకు తరలించడానికి అనుమతిస్తూ టీటీడీ బోర్డు సమావేశం పచ్చజెండా ఊపేసిందని సమాచారం. వీటిలో వంద దాకా అధికార పార్టీకి కావాల్సిన వారివే అంటున్నారు. అయినవారికి మేళ్లు చేయడం, అందినకాడికి వసూలు చేసుకోవడం అనే పద్ధతిలో తట్టల పందారం సాగిందంటున్నారు. తట్ట లైసెన్సు కోసం ఒక్కొక్కరి నుంచి రూ.15లక్షల దాకా వసూలు చేశారనే ప్రచారం జరుగుతోంది. ఈ విషయం మీడియాలో గగ్గోలు కాకుండా మీడియాకు సంబంధించిన కొందరికి కూడా తట్టలు కట్టబెట్టినట్లు చెప్పుకుంటున్నారు. అనధికారికంగా తట్టలు నడుపుకుంటున్న వారికి లైసెన్సులివ్వడం, తట్ట లైసెన్సులు కొనుగోలు చేసిన వారి పేరు మీద పునరుద్ధరించడం, ప్రస్తుతం ఉన్న తావు నుంచి వ్యాపారం మరింత బాగా జరిగే ప్రదేశాలకు తట్టను మార్చుకోవడానికి అనుమతించడం వంటివి జరిగాయి.

152 తట్ట లైసెన్సుల పునరుద్ధరణ, స్థల మార్పిడులకు అనుమతి

పాతిక కోట్లు చేతులు మారినట్టు ప్రచారం

తట్టకి అద్దె రోజుకి రూ.10 వేలు

తిరుమలలో ఒక తట్ట లైసెన్సు ఉంటే చాలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం కూడా వదిలేసుకోవచ్చు. తట్ట లైసెన్సు ఉన్నవారే వ్యాపారం నడుపుకోనవసరం లేదు. అద్దెకిచ్చినా చాలు. పీఏసీ-1 వద్ద తట్ట లైసెన్సు కలిగిన వారు ఇతరులకు ఇస్తే రోజుకి రూ.1,500లు అద్దె వస్తుంది. ఇదే తట్టను పాత అన్నదాన సత్రం సమీపానికి మార్చుకోగలిగితే అద్దె రోజుకి రూ.10వేలు లభిస్తుంది. దీంతో వ్యాపారం బాగా జరిగే తావుకి తట్టలు మార్చుకోవడానికి జరిగిన ప్రయత్నాలు అధికార పార్టీ నాయకుల పాలిట వరంగా మారాయి. ఈ విధంగా పాపవినాశనం నుంచి పీఏసీ-1 ప్రాంతానికి గతంలోనే తరలించుకున్న ఒకరు, ఇప్పుడు అక్కడ వ్యాపారం సరిగా లేదన్న కారణంతో పాత అన్నదాన సత్రం వద్దకు మార్చుకున్నారని చెబుతున్నారు. మరొకరు పాపనాశనం నుంచి నేరుగా పాత అన్నదాన సత్రం వద్దకు మార్చుకున్నారని,ఇంకొకరు షాపింగ్ కాంప్లెక్స్ నుంచి పాత అన్నదాన సత్రం వద్దకు తట్టను తరలించుకున్నట్టు సమాచారం. కాగా ఇదే పాత అన్నదాన సత్రం వద్ద తట్టల వ్యాపారం వల్ల యాత్రికులకు అసౌకర్యంగా ఉందని గతంలో 30 తట్టలను ఇక్కడి నుంచి తొలగించడం విశేషం.

7 షాపులూ మార్చేశారు

తిరుమలలో ఏడు షాపులను ఒక చోట నుంచి మరో చోటకు తరలించడానికి కూడా ఇటీవలి బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. వీటిలో హోటళ్లే ఎక్కువగా ఉన్నాయి. ఈ తరలింపు అనుమతుల కోసం దుకాణదారులు రూ.5కోట్ల వరకూ ముడుపులు చెల్లించుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. కొండపైన పీఏసీ 1, పీఏసీ 2, సీఆర్‌వో, హెచ్‌టీ తదితర ప్రాంతాల్లో దుకాణదారులకు ముఖ్యంగా హోటళ్ల నిర్వాహకులకు వ్యాపారాలు తగ్గాయి. ఆ ప్రాంతాల్లో టీటీడీ ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేసినందున భక్తుల్లో ఎక్కువ మంది అక్కడే టిఫిన్లు, భోజనాలు చేస్తున్నారు. దీంతో ఈ ప్రాంతాల నుంచి నందకం, వకుళమాత భవనం, మ్యూజియం, మఠాలు, వరాహస్వామి గెస్ట్ హౌస్ ఎదుట శ్రీవారి సేవా సదన్ తదితర ప్రాంతాలకు తమ హోటళ్లను తరలించుకునేందుకు యత్నిస్తున్నారు. ఆప్రాంతాల్లో హోటళ్లు లేకపోగా ఇటీవల కాలం నుంచి భక్తుల రద్దీ పెరిగింది. బోర్డు నిర్ణయం వీరికి కల్పతరువుగా మారింది. ఇలా తరలింపునకు అనుమతి పొందిన ఓ హోటల్ యజమాని తిరుపతి మంచాల వీధికి చెందిన అధికార పార్టీ నాయకుడు కావడం విశేషం. అందులోనూ అతడిది టెండర్ ద్వారా దక్కిన షాపు. నిబంధనల మేరకు మరో ప్రాంతానికి తరలించడానికి అవకాశం లేదు. అయినా తరలింపునకు అనుమతి దక్కిందని సమాచారం. మరొకరు హెచ్‌టీ కాంప్లెక్స్ నుంచి మ్యూజియం వద్దకు షాపును మార్చుకునేందుకు అనుమతి పొందారని తెలుస్తోంది.

ఒకప్పుడు తట్టంటే..?

ఒకప్పుడు తిరుమల కొండ మీద కొందరు దేవుడి దారాలు, చిన్న చిన్న బొమ్మలు, టోపీలు, కలకండ, తినుబండారాలు వంటివి తట్టలో పెట్టుకుని అమ్మేవారు. తట్టను నెత్తిన కానీ, పొట్టకి ఆనించుకుని మెడకు వేలాడదీసుకునిగానీ భక్తులుండే ప్రాంతాలకు తిరుగుతూ అమ్ముకుని పొట్టపోసుకునేవారు. భక్తుల సంఖ్య భారీగా పెరిగాక తట్టల వ్యాపారాలు రోజూ వేలల్లో జరగడం మొదలైంది. దీంతో తట్ట వ్యాపారుల మధ్య గొడవలు కూడా జరిగేవి. దీన్ని గ్రహించిన టీటీడీ 1975 నుంచి తట్టలకు లైసెన్సులు ఇవ్వడం మొదలుపెట్టింది. ప్రారంభంలో పదుల సంఖ్యలోనే ఉండే ఈ లైసెన్సు తట్టల సంఖ్య పెరుగుతూ పోయింది. తిరుమల నుంచి స్థానికుల తరలించడంతో వీరికి న్యాయం చేయడానికి కూడా తట్ట లైసెన్సులు ఇచ్చారు. మొదట్లో లైసెన్సు కాలపరిమితి పదేళ్ల నుంచి 20 ఏళ్ల దాకా ఇచ్చేవారు. ఇప్పుడు ఏటా రెన్యువల్ చేసుకోవాలనే నిబంధన పెట్టారు. మొదట్లో ఒక తట్ట నుంచి నెల అద్దె రూ.300లు టీటీడీ వసూలు చేసేది. ఆ తర్వాత దాన్ని వెయ్యికి పెంచారు.ప్రస్తుతం రూ.3000లు వసూ లు చేస్తున్నారు. నిర్దీత గడువులోగా తట్ట రెన్యువల్ చేసుకోకపోతే రద్దు చేయాలి. అయితే ఇప్పుడు దీన్నే మానవీయ కారణం చూపుతూ రెన్యువల్ చేస్తున్నారు. నిజానికి ఎప్పుడెప్పుడో ఆగిపోయిన తట్టలను కూడా కొందరు ఎప్పుడో కొనేశామంటూ అగ్రిమెంట్లు చూపించి ఇలా కొత్త అనుమతులు పొందారు.

ఇప్పుడు తట్టంటే ఇదీ..

నెత్తిన తట్ట ఎప్పుడో మాయమైంది. ఆ స్థానంలో చిన్న దుకాణాలు వెలిశాయి. పేరు తట్టే గానీ టీ బంకులుగా, టిఫిన్ సెంటర్లుగా, వివిధ వస్తువులమ్మే షాపులుగా ఇవి రూపం మార్చుకున్నాయి. ప్రస్తుతం తిరుమలలో అధికారికంగా తట్టలు 800 దాకా ఉన్నాయి. అనధికారికంగా మరో 500 నడుస్తుంటాయి. అధికారుల మౌఖిక హామీలతో వీటిని అయినవాళ్లు నడుపుకుంటూ ఉంటారు. నిజానికి వీళ్లు తట్ట పెట్టుకోరు. అద్దెకిచ్చి రోజుకి వేల రూపాయిలు వసూలు చేసుకుంటూ ఉంటారు. ఇలా మీడియాకు సంబంధించిన అనేకమందికి కూడా అనధికార తట్టలు లెక్కకు మిక్కిలి కొండ మీద ఉన్నాయి. బోర్డు నిర్ణయంతో ఈ అయినవాళ్లందరి పంట పండింది. భవిష్యత్తులో ఎవరు అధికారంలోకి వచ్చినా ఇబ్బంది లేకుండా ఉండేందుకు అధికారిక ఆమోద ముద్ర వేసేసుకుంటున్నారు. నెలకు లక్షల్లో అద్దె వచ్చే తట్ట కోసం పది నుంచి పదహైదు లక్షలు ముట్టజెప్పడం పెద్ద భారంగా ఎవ్వరూ అనుకోవడం లేదు.

ముక్కంటి క్షేత్రానికి కల్యాణ శోభ



ఆది దంపతుల వివాహ వేడుకకు ముస్తాబైన పెండ్లి మండపం

శ్రీకాళహస్తి, మార్చి 10: శ్రీకాళహస్తీశ్వరాలయ మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం వేకువజామున ఆదిదంపతుల కల్యాణోత్సవం జరగనుంది. ఇందుకోసం శ్రీకాళహస్తిలోని కైకాలవారి పెండ్లి మండపాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. మరోవైపు ఆదివారం సాయంత్రం నుంచే క్షేత్రానికి కల్యాణ శోభ సంతరించుకుంది. కల్యాణోత్సవ ఘడియల్లో పెళ్లి చేసుకోవడానికి పలు జంటలు తరలివచ్చాయి. ఈ క్రమంలో బాల్య వివాహాలు జరక్కుండా అధికారులు నిఘా పెట్టారు. అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో ముక్కంటీశుడిని గజవాహనంపై, జ్ఞాన ప్రసూనాంబదేవిని సింహ వాహనంపై అధిష్ఠింపజేశారు. అనంతరం ఊరేగింపుగా పెండ్లి మండపం వద్దకు బయల్దేరారు. వేకువన 3.30 గంటలకు కల్యాణోత్సవం జరపనున్నారు.

నేడు టీటీడీ బోర్డు సమావేశం


● దాదాపు 25 అంశాలపై చర్చించనున్న సభ్యులు

తిరుమల, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం సోమవారం తిరుమలలో జరుగనుంది. బోర్డు ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి నేతృత్వంలో సభ్యులు దాదాపు 25 అంశాలతో రూపొందించిన అజెండాపై చర్చించి, తీర్మానాలు చేయనున్నారు. ఆలయంలోని సన్నిధి తీర్థ పీఠం, కొలువు పీఠాలపై బంగారు తాపడంతో రాగి రేకులను ఏర్పాటు చేసే అంశంతోపాటు వసతి గృహాలు, పీఏసీ-1 మరమ్మతులు, ముడి సరుకుల కొనుగోళ్లు, బాలాజీనగర్ సమీపంలో సుమారు రూ.1.5 కోట్లతో ఫెన్సింగ్ ఏర్పాటుపై చర్చించనున్నట్టు సమాచారం. అలాగే రూ.14 కోట్లతో తిరుమలలోని ఉద్యోగుల క్వార్టర్స్ మరమ్మతులు,వివిధ జాతీయ బ్యాంకుల్లో బంగారు నిల్వలు, వాటిపై వచ్చే వడ్డీ పెంపునకు తీసుకోవాల్సిన చర్యలు,ఉద్యోగాల భర్తీ వంటి అంశాలపై చర్చించనున్నట్టు తెలిసింది. కాగా, ఎన్నికల కోడ్ సమీపిస్తున్న క్రమంలో ఇదే టీటీడీ చివరి బోర్డు సమావేశమనే చర్చ నడుస్తోంది.

సిద్ధం సభకు మరో 85 బస్సులు

తీవ్రంగా ఇబ్బంది పడ్డ ప్రయాణికులు

తిరుపతి అర్బన్, మార్చి 10: వైసీపీ ప్రచారంలో భాగంగా నిర్వహిస్తున్న సిద్ధం సభకు ఇప్పటికే 155 ఆర్టీసీ బస్సులను తీసుకెళ్లారు. చంద్రగిరి నియోజకవర్గానికి బస్సులు చాలడం లేదని వైసీపీ నాయకుడు కోరగా.. శనివారం అర్ధరాత్రి మరో 85 బస్సులను అధికారులు తరలించేశారు. తిరుపతి, తిరుమల, అలిపిరి, మంగళం, పుత్తూరు, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, వెంకటగిరి డిపోల నుంచి నిష్పత్తి ప్రకారం బస్సులను ఎంపిక చేసి పంపారు. మరోవైపు డ్రైవర్లకు స్పెషల్ డ్యూటీ వేస్తే కొందరు నిరాకరించగా, బలవంతంగా ఒప్పించినట్లు సమాచారం. దీనివల్ల ఆదివారం ఉదయం నుంచే చాలా ప్రాంతాలకు బస్సుల కొరత కనిపించింది. గంటల తరబడి నిరీక్షిస్తూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు.





హైవేపై వాహనాలు అపుతున్న పోలీసులు - మాంబట్టు సెజ్‌లో నిలివేసిన వాహనాలు

300 కిలోమీటర్ల దూరంలో ట్రాఫిక్ ఆంక్షలు

సూళ్లూరుపేటలో భారీ వాహనాలు ఆపేసిన పోలీసులు

సూళ్లూరుపేట, మార్చి 10: బాపట్ల జిల్లా మేదరమెట్లలో జరిగే సిద్ధం సభ కోసం 300 కిలోమీటర్ల దూరంలోని సూళ్లూరుపేటలో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఉదయం 10గంటల నుంచే నెల్లూరు వైపు వెళ్లే భారీ వాహనాలను హైవేలోని సూళ్లూరుపేట టోల్‌ప్లాజా వద్ద, తడ మండలం కొండూరు సమీపంలో అపాచి క్రాస్ రోడ్డు వద్ద సీఐ మధుబాబు ఆధ్వర్యంలో పోలీసులు ఆపేశారు. వీటిని మాంబట్టు సెజ్‌లో ఉన్న ఖాళీ స్థలాల్లోకి మళ్లించారు. సీఎం సభ జరుగుతుందని, సాయంత్రం వరకు ఇక్కడే ఉండాలని హుకుం జారీ చేశారు. హైవేపై తాము వెళుతుంటే ట్రాఫిక్ ఇబ్బంది ఏంటని వాహనాల డ్రైవర్లు లబోదిబోమన్నా ఫలితం లేకపోయింది. దీనివల్ల డ్రైవర్లు, క్లీనర్లకు తాగునీరు, మధ్యాహ్నం భోజనం లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

మగ బిడ్డను పెంచుకోవాలనే ఎత్తుకొచ్చేశా

● కిడ్నాపర్ ఇజ్జాడ దేవి

తిరుపతి, క్రైం మార్చి 10: 'నాకు ఆడబిడ్డ ఉంది. మగబిడ్డను పెంచుకోవాలనే తిరుమల నుంచి ఎత్తుకొచ్చేశా' అని నిందితురాలు ఇజ్జాడ దేవి మీడియాకు చెప్పింది. బాలుడిని తిరుపతికి తీసుకొచ్చి లాడ్జిలో ఉండగా పోలీసులు తనను పట్టుకున్నారని పేర్కొంది. ఈ బాలుడిని మరో వ్యక్తికి అప్పగించడానికి ఫోన్ ద్వారా ఆమె ప్రయత్నించింది. అతను రావడం ఆలస్యం కావడంతోనే పోలీసులకు చిక్కింది.



బిడ్డను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న ఎస్పీ కృష్ణకాంత్ పటేల్

తల్లి ఒడికి చిన్నారి చేరిందిలా..

పోలీసులు అప్రమత్తమవ్వడంతో కొద్ది గంటల వ్యవధిలోనే కిడ్నాప్ గురైన అభినయ్ (3) తల్లి ఒడికి చేరాడు. తిరుపతిలో ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ మీడియాకు వివరాలను తెలిపారు. జోగులాంబ గద్వాల్ జిల్లాలోని ఐజ గ్రామానికి చెందిన నగేష్, పరిమళ దంపతులు తమ ఇద్దరు కుమారులు అక్షయ్ (6), అభినయ్(3), కుటుంబీకులతో కలిసి శ్రీవారి దర్శనార్థం ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు తిరుమలకు వచ్చారు. గది లభించక పోవడంతో పీఏసీ-2లో సేదతీరారు. ఆ సమయంలో తూర్పు గోదావరి జిల్లా రాజానగరానికి చెందిన ఇజ్జాడ దేవి తన వద్ద ఉన్న మొబైల్ ఫోన్‌తో అభినయ్‌ని ఆడిస్తూ అక్కడి నుంచి ఎత్తుకొచ్చేసింది. మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో బిడ్డ కనిపించడం లేదని గుర్తించిన తల్లిదండ్రులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు బిడ్డను తిరుమల నుంచి దేవి.. ఓ జీపులో తిరుపతికి తీసుకొచ్చేసింది. కెన్సెస్ నుంచి సంధ్య థియేటర్ రోడ్డులోకి వెళ్లి అక్కడున్న ఆర్టీసీ ఉద్యోగుల రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఆవుల ప్రభాకర్ యాదవ్‌ను అద్దె గది కావాలని అడిగింది. పెద్దకాపు లేఅవుట్‌లో ఉంటాయని చెప్పడంతో అటువైపు వెళ్లింది. కొంతసేపటికి ఆర్టీసీ డిపో మేనేజర్ ద్వారా వాట్సప్‌లో కిడ్నాప్ వివరాలు చూసిన ప్రభాకర్ వెంటనే ఈ విషయాన్ని సీఐ జగన్‌మోహన్‌రెడ్డికి తెలియజేశారు. ఆయన.. ఈస్ట్, తిరుమల టూటౌన్ పోలీసులతో కలిసి పెద్దకాపు లేఅవుట్‌లోని లాడ్జీలలో గాలించి నిందితురాలిని, బిడ్డను గుర్తించారు. రాత్రి సుమారు ఎనిమిది గంటలకు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. బిడ్డను తల్లిదండ్రులకు ఎస్పీ అప్పగించారు. స్వల్ప వ్యవధిలోనే కిడ్నాప్ కేసును ఛేదించిన సీఐ జగన్‌మోహన్‌రెడ్డిని, తిరుమల టూటౌన్ సీఐ సత్యనారాయణ బృందం, తిరుమల వన్‌టౌన్ కానిస్టేబుల్ కె.మునిశేఖర్‌తోపాటు ఆర్టీసీ నేత ప్రభాకర్ యాదవ్‌ను ఎస్పీ అభినందించారు.



నిందితురాలు దేవి

శుభ కార్యానికి వెళ్తూ... పరలోకానికి

బైక్‌ను ఢీకొన్న లారీ ● ఇద్దరు యువకుల దుర్మరణం

మరో యువకుడికి తీవ్ర గాయాలు



ప్రమాద స్థలంలో హేమంత్, వెంకటేశ్వర్లు మృతదేహాలు

నాయుడుపేట టౌన్, మార్చి 10: శుభకార్యానికి వెళ్తూ... రోడ్డు ప్రమాదానికి గురై ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. పోలీసుల కథనం మేరకు... నెల్లూరు పట్టణానికి చెందిన హేమంత్, వెంకటేష్, తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి చెందిన బాలాజీ నెల్లూరులోని ఓ మిఠాయి దుకాణంలో పనిచేస్తున్నారు. ఆదివారం శ్రీకాళహస్తిలో శుభకార్యానికి హాజరయ్యేందుకు మోటారు సైకిల్‌పై ముగ్గురు స్నేహితులూ బయలుదేరారు. నాయుడుపేట మండలం మూర్తిరెడ్డిపాళెం జాతీయ రహదారి సమీపంలో వెళ్తుండగా లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో హేమంత్(17), వెంకటేష్ (22) అక్కడికక్కడే మృతి చెందారు. మరో యువకుడు బాలాజీ తీవ్రంగా గాయపడగా అతడిని 108 వాహనంలో నాయుడుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యసేవల కోసం తిరుపతికి తీసుకెళ్లారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీతోనే ముస్లింల సంక్షేమం: పాశిం



టీడీపీలో చేరిన ముస్లింలతో పాశిం సునీల్‌కుమార్

గూడూరు, మార్చి 10: ముస్లింల అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడేది టీడీపీనేని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని చెన్నూరు గ్రామంలో పలువురు ముస్లింలు టీడీపీలో చేరడంతో వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో ముస్లింలకు చంద్రబాబునాయుడు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. రంజాన్ తోఫా, దుల్హాన్, ఆదరణ పథకం ద్వారా చేతివృత్తిదారులకు పనిముట్లు అందజేశారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పథకాలన్నీ రద్దుచేసి ముస్లింలను మోసం చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో అందరూ సమష్టిగా పనిచేసి టీడీపీని గెలిపించాలని సునీల్‌కుమార్ అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు కరిముల్లా, కరుణాకర్‌రెడ్డి, ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, అబ్దుల్‌రహీం, మట్టం శ్రావణి, కల్లూరు రవి, నయీమ్, నిసార్, సలాం, తాజుద్దీన్, రాధయ్య తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

చిల్లకూరు, మార్చి 10: చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి, పేదల అభ్యున్నతి సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని చింతవరం, పొన్నవోలు గ్రామాల్లో శంఖారావం కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి మినీమెనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సన్నారెడ్డి వెంకటరమణారెడ్డి, కరిముల్లా, వెంకటేశ్వర్లురెడ్డి, భాస్కర్‌రెడ్డి, చిరంజీవి, వెంకటేశ్వర్లు, మునిశేఖర్‌గౌడ్, వెంకటకృష్ణయ్య, సుప్రజ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టాలి

వాకాడు, మార్చి 10: సూపర్ సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలని గూడూరు నియోజవర్గ టీడీపీ ఇన్‌చార్జి పాశం సునీల్‌కుమార్ అన్నారు. మండలంలోని కొండూరులో టీడీపీ నాయకులతో ఆయన మాట్లాడారు. దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, తిరుమూరు శ్రీనివాసులురెడ్డి, కుంచం దయాకర్, దోశకాయల కృష్ణమూర్తి, నెల్లూరు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధం: జనసేన



ప్రచారం నిర్వహిస్తున్న జనసేన నాయకులు

గూడూరు, మార్చి 10: రాష్ట్రంలో అవినీతిపాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం మండలంలోని విందూరు గ్రామంలో జనసేన ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి పాశం సునీల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మోహన్, ఇంద్రవర్ధన్, మస్తాన్, శీను, రవి, రూపేష్, భాస్కర్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

రూ.64 లక్షలు, 113 గ్రాముల బంగారం పట్టివేత



నగదు, బంగారాన్ని చూపుతున్న పోలీసులు

చిల్లకూరు, మార్చి 10: చిల్లకూరు మండలంలోని బూదనం టోల్‌ప్లాజా వద్ద ఆదివారం వేకువన సీఐ వేణుగోపాల్‌రెడ్డి, ఎస్‌ఐ అంజిరెడ్డి సిబ్బందితో కలసి తనిఖీలు చేస్తున్నారు. ఈ సమయంలో శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండలం తామరపల్లి గ్రామానికి చెందిన మణికంఠ, నరసన్నపేటకు చెందిన మన్మధరావులు శ్రీకాకుళం నుంచి చెన్నైకి కారులో రూ.64 లక్షల నగదు, 113 గ్రాముల బంగారాన్ని ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకుండా తీసుకెళుతున్నట్లు గుర్తించారు. పట్టుబడిన నగదు, బంగారాన్ని ఆదాయపన్నుశాఖకు అప్పగించనున్నట్లు పోలీసులు తెలిపారు.

యథేచ్ఛగా గ్రావెల్ తవ్వకాలు

చిల్లకూరు, మార్చి 10: మండలంలోని తొణుకమాల గ్రామంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఆదివారం స్థానికులు అధికారులకు సమాచారం ఇచారు. రెవెన్యూ అధికారులు సిబ్బందిని పంపి తవ్వకాలు నిలిపివేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ సిబ్బంది గ్రావెల్ తవ్వకాల ప్రదేశానికి వెళ్లే సరికి అక్కడి నుంచి టిప్పర్లు వెళ్లిపోయాయి. పలు దినాల్లో ఇష్టారాజ్యంగా గ్రావెల్ తవ్వి తరలిస్తున్నారని స్థానికలు చెబుతున్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని గ్రావెల్ అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

కారును ఢీకొన్న బైక్

వెంకటగిరిటౌన్, మార్చి 10: పట్టణంలోని జగనన్న కాలనీ వద్ద తిరుపతి వైపు వెళ్తున్న కారును వెంకటగిరికి వస్తున్న బైక్ ఢీకొంది. న్నారు. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న రాముకు స్వల్ప గాయాలయ్యాయి. అతడిని స్థానికులు ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

రేపు రక్తదాన శిబిరం

వెంకటగిరిటౌన్, మార్చి 10: వెంకటగిరి ఐటీఐ కళాశాల వద్ద ఈ నెల 12వ తేదిన రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ సుజన్‌కుమార్ ఆదివారం తెలిపారు.

మత్స్యకారులకు ఎన్నికల 'ఎర'



పూడిరాయదొరువు వద్ద పూడిపోయిన ఇసుకమేటలు

వాకాడు, మార్చి 10: పులికాట్‌లో పూడికతీత పనులకు ఈనెల 12న ముఖ్యమంత్రి జగన్ వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశా ప్రకటించడం చర్చనీయాంశమవుతోంది. 2017 జనవరిలో పాదయాత్రలో భాగంగా నాయుడుపేటకు వచ్చిన జగన్ పులికాట్‌కు పూర్వవైభవం తెస్తానంటూ ఆర్భాటంగా ప్రకటించారు. మత్స్యకారుల జీవనోపాధి పెంపొందించడం కోసం సముద్ర ముఖద్వారాల పూడికతీత పనులు చేపడుతామని హామీ ఇచ్చారు. 2018లో టీడీపీ ప్రభుత్వం రూ.50కోట్లతో పూడిక పనులు చేపడుతున్నామని ప్రకటించింది. ప్రభుత్వం మారడంతో పనులు అటకెక్కాయి. 2022లో రూ.123 కోట్ల వ్యయంతో పూడిక పనులతో పాటు మినీ హార్బర్ ఏర్పాటు చేస్తామని ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు ఊదరగొట్టారు. జాతీయ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని గత ఏడాది నవంబరు 21వ తేదీ సీఎం జగన్ పులికాట్‌లో పూడికతీత పనులకు శంకుస్థాపన చేస్తారంటూ హడావుడి చేశారు. తాజాగా ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న తరుణంలో శనివారం కలెక్టర్‌తో పాటు ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, ఆర్డీవో కిరణ్‌కుమార్ బోట్‌లో వెళ్లి వాకాడు మండలం పూడిరాయదొరువు పంచాయతీ పరిధిలోని సముద్ర ముఖద్వారాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నవాబుపేట మత్స్యకారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ మత్స్యకారుల జీవన ప్రమాణాలను అభివృద్ధి పరిచేందుకు రూ.123 కోట్లతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పూడిరాయదొరువు సమీపంలో పూడికతీత పనులు ప్రారంభిస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక అదిగో ఇదిగో అంటూ ఐదేళ్ల కాలయాపన చేసి, తాజాగా వర్చువల్ విధానంలో జగన్ శంకుస్థాపన చేస్తారని చెప్పడం ఎన్నికలకు ఎర వేసేందుకేనని మత్స్యకార వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అసలు అనుమతులే రాకుండా, నిధులు మంజూరు కాకుండా పనులు ప్రారంభించేందుకు శంకుస్థాపన చేయడం ద్వారా మత్స్యకారులను మోసం చేయడానికి సిద్ధమైపోయారని, రానున్న ఎన్నికల్లో వైసీపీకి గుణపాఠం చెప్పేందుకు తామూ సంసిద్ధంగా ఉన్నామని మత్స్యకారులు అంటున్నారు.

సూపర్ సిక్స్‌తో వైసీపీ అభ్యర్థులకు డిపాజిట్లు గల్లంతు: కురుగొండ్ల



కరపత్రాలు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల

వెంకటగిరి, మార్చి 10: టీడీపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో వైసీపీ అభ్యర్థులకు వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు దక్కవని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. ఆదివారం పట్టణంలోని 12వ వార్డులో బాబు ష్యూరిటీ - భవిషత్ గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివంచారు. వైసీపీ నేతలు అధికారాన్ని అడ్డం పెట్టుకొని కోట్లకు పడగలెత్తారని విమర్శించారు. ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని చూస్తున్నారని అధికార పార్టీ నేతలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు ముఖ్యంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. రాష్ట్ర భవిషత్తును దృష్టిలో వుంచుకొని ప్రతి ఒక్కరూ టీడీపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పులికొల్లు రాజేశ్వరరావు, కేవీకే ప్రసాద్ నాయుడు, పునుగోటి విశ్వనాథనాయడు, బీరం రాజేశ్వరరావు, గంగాధర్, కాపా శ్రీనివాసులు నాయుడు, గల్లా శ్రీనివాసులు, అవ్వారు సత్యం, పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి, సుధా పాల్గొన్నారు.

బస్సుల్లేక ప్రయాణికులకు తిప్పలు



బస్సులు లేక వేనాడు దర్గాకు ఆటోల్లో వెళ్తున్న ప్రయాణికులు

సూళ్లూరుపేట, మార్చి 10: సిద్ధం సభకు సూళ్లూరుపేట డిపో నుంచి దాదాపు 20 బస్సులు పైబడి పోవడంతో పలు గ్రామాలు, నెల్లూరు వైపు వెళ్లే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆదివారం అమావాస్య కావడంతో వేనాడు దర్గాకు వెళ్లే భక్తులు బస్సుల వసతి లేక ఇబ్బందులు తప్పలేదు. ఇటు తమిళనాడు, తెలంగాణ, బెంగళూరు సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు బస్సులు లేవని తెలియడంతో ఆటోలు, ప్రైవేట్ వాహనాల్లో దర్గాకు చేరుకోవాల్సి వచ్చింది.

కోట: బాపట్ల జిల్లా మేదరమిట్లలో ఆదివారం జరిగిన సిద్ధం సభకు వాకాడు డిపోకు చెందిన 10 బస్సులు వెళ్లాయి. దీంతో కోట, నాయుడుపేట, గూడూరు, ముత్తుకూరు, నెల్లూరు ప్రాంతాలకు బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఆటోలకు అధిక చార్జీలు చెల్లించి వెళ్లాల్సివచ్చింది.

రైసింగ్ ఫుట్‌బాల్ క్లబ్ కమిటీ ఎన్నిక



సూళ్లూరుపేట, మార్చి 10: సూళ్లూరుపేట రైసింగ్ ఫుట్‌బాల్ క్లబ్ నూతన కమిటీని ఆదివారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఎన్నుకొన్నారు. అధ్యక్షుడుగా కే.బాలాజి, కార్యదర్శిగా ఎస్‌కె.చాంద్ బాషా, ఉపాధ్యక్షులుగా ఆర్.సురేష్, ఎం.రామ్మూర్తి, సహాయ కార్యదర్శులుగా హెచ్.లోకేశ్, కె.సురేష్ బాబు, ట్రెజరర్‌గా ఆర్.హరి, కార్యవర్గ సభ్యులుగా ఎం.సుదీప్ దేవ్, జీ.సురేంద్ర, కె.సుమన్, విజయకుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ త్వరలోనే ఫుట్‌బాల్ సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేస్తామని 6 సంవత్సరాలు పైబడిన యువతీ, యువకులు పాల్గొనవచ్చునన్నారు.

చెందోడులో శంఖారావం



విద్యానగర్‌లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు

కోట, మార్చి 10: మండల పరిధిలోని చెందోడులో ఆదివారం టీడీపీ ఆధ్వర్యంలో శంఖారావం కార్యక్రమానికి సంబంధించి కరపత్రాల పంపిణీ జరిగింది. టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వాకా విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నేతలు విద్యానగర్ సెంటర్, చెందోడు బీసీ, ఎస్సీ కాలనీల్లో పర్యటించి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్‌కుమార్‌ను గెలిపించాలంటూ ఇంటింటా తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రఘురామయ్య, సుబ్రహ్మణ్యంయాదవ్, శ్రీనివాసులుయాదవ్, కుప్పయ్య, ధనంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు అండగా నిలుస్తాం: ఐక్యవేదిక

కోట, మార్చి 10: నిరుపేద బీసీ విద్యార్థులు, వృద్ధులు, అనాథ పిల్లలకు అండగా నిలిచి సహకారాన్ని అందిస్తామని బీసీ కులాల ఐక్యవేదిక నాయకుడు మర్లపల్లి గోపీకృష్ణ అన్నారు. కోటలోని బీసీ ఐక్య కులాల కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీ కులాలకు చేయూత ఇవ్వడమే తమ సంస్థ లక్ష్యమన్నారు. నిరుపేద బీసీలు ఎవరైనా అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటే తమ కార్యాలయాన్ని సంప్రదిస్తే ఆర్థికంగా ఆదుకుంటామని చెప్పారు. అదే విధంగా పేద విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు. 11మంది సభ్యులతో బీసీ ఐక్యవేదిక నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా మర్లపల్లి గోపీకృష్ణ, ఉపాధ్యక్షుడుగా ఇరగరాజు రవికుమార్, జనరల్ సెక్రటరీగా పురం హరీష్, సెక్రటరీగా పల్లమాల రాఘవ, కోశాధికారిగా రవికుమార్, సభ్యులుగా సుధీర్, కోటయ్య, కృష్ణయ్య, బాల, కోడూరు రామును ఎన్నుకున్నారు.

చెంగాళమ్మకు బంగారు కాసుల హారం విరాళం

సూళ్లూరుపేట, మార్చి 10: చెంగాళమ్మ పరమేశ్వరికి చెన్నైకి చెందిన డాక్టర్ కే.సతీష్ శ్రీనివాస కుటుంబ సభ్యులు 34 గ్రాముల బంగారు కాసుల హారాన్ని విరాళంగా ఆదివారం అందజేశారు. అదేవిధంగా సూళ్లూరుపేటకు చెందిన మొగ్గలూరు బాలసుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు నిత్య అన్నదాన కార్యక్రమానికి రూ.65 వేలు అందజేశారు.

నాపేరుంటే దర్శనం ఇవ్వద్దని ఆదేశిస్తారా?

టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి

తిరుమల, మార్చి10(ఆంధ్రజ్యోతి): తన పేరు ఉంటే దర్శనానికి అనుమతి ఇవ్వద్దని ఉద్దేశపూర్వకంగా ఈవో హుకుం జారీ చేయడం మంచి పద్ధతి కాదని బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి అన్నారు. తిరుమల శ్రీవారిని ఆదివారం దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. టీటీడీ ధర్మకర్తల మండలి మాజీ సభ్యుడి హోదాలో శ్రీవారిని దర్శించుకున్నట్టు తెలిపారు. దేవస్థానం అనేది భక్తుల కోసం నిర్మించారన్నారు. వ్యక్తిగత కక్షల కోసం శ్రీవారి దర్శనానికి రానియ్యకుండా అపడం మంచిది కాదన్నారు. బోర్డు మాజీ సభ్యుడిగా దర్శనం చేసుకునే అవకాశం తనకు దేవుడు కల్పించాడన్నారు. ఇటీవల దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి దర్శనానికి వస్తున్న ప్రముఖుల లేఖల్లో తన పేరు ఉంటే టీటీడీ తొలగిస్తోందన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. గతంలో కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్ దర్శనానికి వచ్చినపుడు ఆయన సిఫార్సు లేఖలో తన పేరు ఉందని అనుమతించలేదన్నారు. దర్శనం చేసుకోకుండానే తిరిగి వెళ్లిపోతానని కేంద్రమంత్రి చెప్పడంతో తనకు దర్శన టికెట్ ఇచ్చినట్టు తెలిపారు. అలాగే మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబు లేఖలోనూ తన పేరును తొలగించారన్నారు. ఇక తాజాగా మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ ఇచ్చిన సిఫార్సు లేఖలోనూ తన పేరును తొలగించారన్నారు. దీనిపై శివరాజ్ సింగ్ ఈవోతో మాట్లాడేందుకు ప్రయత్నం చేసినా స్పందించకపోవడంతో రాష్ట్ర సీఎస్ జవహర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారన్నారు. ఈవో ధర్మారెడ్డి మూర్ఖత్వంతో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

రాక్షసపాలనకు చరమగీతం: నెలవల



టీడీపీలో చేరిన వారితో విజయశ్రీ, నెలవల సుబ్రహ్మణ్యం

నాయుడుపేట టౌన్, మార్చి 10: రాష్ట్రంలో రాక్షసపాలనకు ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. సూళ్లూరుపేట పట్టణ పరిధిలోని మన్నారుపోలూరుకు చెందిన వైసీపీ కార్యకర్తలు ఆకుతోట రమేష్, శంఖు సురేష్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి విజయశ్రీ, నెలవల సుబ్రహ్మణ్యం పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ, జనసేన పార్టీలతో కలసి రాష్ట్రంలో రాక్షసపాలనను అంతముందించేందుకు ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, మధునాయుడు, నెలవల రాజేష్, కిషోర్, సాయి, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

రాక్షస పాలనను అంతం చేసేందుకే పొత్తు: నెలవల

సూళ్లూరుపేట, మార్చి 10: రాష్ట్రంలో రాక్షస, దోపిడీ పాలనను అంతం చేసేందుకే టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడిగా ఎన్నికలకు సిద్ధమైనట్లు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం ఆయన ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీతో కలసి సూళ్లూరుపేటలో పలువురు సీనియర్ నాయకులను మర్యాద పూర్వకంగా కలిసి తమకు మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఏజీ కిషోర్, చిట్టేటి పెరుమాల్, నలజాం రాము, నెలవల రాజేష్, వెంకటేశ్వర్లు రెడ్డి, నాపా మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

'టీడీపీ విజయమే లక్ష్యంగా ముందుకు సాగుదాం'

పెళ్లకూరు, మార్చి 10: విజయమే లక్ష్యంగా బీజేపీ, జనసేన నాయకులను కలుపుకుని ముందుకు సాగుతామని సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం టీడీపీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో నాయకులు పేరం మధుసూధన్‌నాయుడు, పునబాక పోలయ్య, దామతోటి సుబ్రహ్మణ్యం, వెంకటయ్య, బాలరాజు, పంచేటి వెంకటకృష్ణయ్య కలసి టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయశ్రీని సత్కరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

దక్కిలి, మార్చి 10: మండలంలోని కందలవారిపల్లి గ్రామం వద్ద శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు గాయపడ్డాడు. కందలవారిపల్లి గ్రామానికి చెందిన వేణు బైక్‌పై దక్కిలికి వెళుతుండగా నెల్లూరు నుంచి బైక్‌పై వస్తున్న ఇంతియాజ్, దస్తగిరి ఎదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో వేణు తీవ్రంగా గాయపడటంతో అతడిని పోలీసులు 108 వాహనంలో తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

షార్‌లో సీఐఎస్ఎఫ్ వ్యవస్థాపక దినోత్సవం

సూళ్లూరుపేట, మార్చి 10: భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం షార్‌లో ఆదివారం సీఐఎస్ఎఫ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. షార్‌లోని సీఐఎస్ఎఫ్ యూనిట్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి షార్‌లో కంట్రోలర్ శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షార్ భద్రతలో సీఐఎస్ఎఫ్ సిబ్బంది పాత్ర ఎంతో ఉందన్నారు. అనంతరం సీఐఎస్ఎఫ్ దళాలు నిర్వహించిన విన్యాసాలు ఆకట్టుకొన్నాయి.

ఇండియా కూటమిని బలపరచండి: ఆప్

నాయుడుపేట, మార్చి 10: దేశ సుస్థిరాభివృద్ధి కోసం ఇండియా కూటమిని బలపరచాలని ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలేటి వెంకటస్వామి అన్నారు. నాయుడుపేటలో ఆదివారం కరపత్రాలను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో ఇండియా కూటమి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు మానసా, మస్తానయ్య, దిలీప్, బాబు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లందరికీ వాహనమిత్ర ఇవ్వాలి

ఓజిలి, మార్చి 10: ఆటో డ్రైవర్లందరికీ వాహనమిత్ర పథకం కింద సాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆటో యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఓజిలి బస్టాండు వద్ద ఆటో స్టాండ్ యూనియన్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లందరికీ వాహన మిత్ర ఇస్తున్నట్లు ప్రభుత్వం కాకిలెక్కలు చెపుతోందన్నారు. కేవలం 30శాతం మందికి మాత్రమే వాహనమిత్ర అందుతోందన్నారు. లైసెన్సు ఉన్న ప్రతి ఆటో డ్రైవరుకు వాహనమిత్ర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యకరమంలో జిల్లా ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రమణయ్య, మురళి, ఓజిలి ఆటో స్టాండు అధ్యక్షుడు మహబూబ్ బాషా, ఉపాధ్యక్షుడు బాస్కర్, కార్యదర్శి నూర్‌బాషా కాలేషా, సహాయ కార్యదర్శి జంషీద్ అహ్మద్, కోశాధికారి సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నీలకంఠేశ్వరస్వామి కల్యాణం

నాయుడుపేట టౌన్, మార్చి 10: పట్టణంలోని స్వర్ణముఖినది తీరాన వెలసిన ప్రసూనాంబ సమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి మహోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ ప్రసూనాంబ సమేత నీలకంఠేశ్వరస్వామి కల్యాణాన్ని నిర్వహించారు. ఉభయదాతలుగా ఆలయ చైర్మన్ గూడూరు సుధీర్‌రెడ్డి,సాహిత్యరెడ్డి దంపతులు వ్యవహరించారు.

గ్రంథాలయంలో తనిఖీలు

తడ, మార్చి 10: తడ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ అభివృద్ధి సంస్థ కార్యదర్శి కుమార్‌రాజా తనిఖీ చేశారు. రికార్డులను, పుస్తకాలను పరిశీలించారు. పుస్తక పఠనంపై విద్యార్థులు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట గ్రంథాలయ అధికారి కల్యాణి ఉన్నారు.

కలలకు రెక్కలు.. మహిళలకు వరం

వెంకటగిరి, మార్చి 10: టీడీపీ ప్రకటించిన కలలకు రెక్కలు పథకం మహిళలకు వరం లాంటిదని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇంటర్ పూర్తి చేసిన ప్రతి విద్యార్థిని ఉన్నత చదువులకు కలలకు రెక్కలు పథకం ఉపయోగం పడుతుందన్నారు. కార్యక్రమంలో రుద్రాక్ష, కౌశ్యలమ్మ, రాధమ్మ, కస్తూరమ్మ, విజయలక్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ విజయానికి కృషి

గూడూరు, మార్చి 10: రానున్న ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి పాశం సునీల్‌కుమార్ విజయానికి కృషి చేస్తానని పారిశ్రామికవేత్త కనుమూరు హరిచంద్రారెడ్డి అన్నారు. ఇటీవల వైసీపీని వీడి టీడీపీలో చేరిన ఆయన ఆదివారం గూడూరుకు రావడంతో స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద టీడీపీ, జనసేన నాయకులు స్వాగతం పలికారు. పట్టణంలో మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద హరిచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి అభివృద్ధి పథంలో నడిపించాలంటే ఉమ్మడి ప్రజాప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్రాభివృద్ధిని కాంక్షించే తాను టీడీపీలోకి చేరానని, రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి తనవంతు కృషి చేస్తానన్నారు. మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ మాట్లాడుతూ టీడీపీలో చేరే వారందరినీ కలుపుకుని అధికారంలోకి రాగానే వారికి సముచితస్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో నెలబల్లి భాస్కర్‌రెడ్డి, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు రాజు, చంద్రమౌళి, నరసింహులునాయుడు, పెంచలయ్య, నయీమ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

బాలాయపల్లి, మార్చి10: స్థానిక ఉన్నత పాఠశాలలో చాగణం లలితమ్మ భాస్కర్‌రావు మెమోరియల్ ట్రస్టు, శ్రీవెంకటేశ్వర అరవింద్ నేత్రాలయ సహకారంతో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 200 వందల మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి 40 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. 60 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంటివైద్యనిపుణులు గౌరీశంకర్, ట్రస్టు సీఈవో సీతారామ నాయుడు, ఏవో గల్లా కృష్ణ, అరవింద్ నేత్రాలయ సిబ్బంది జీవన్ తదితరులు పాల్గొన్నారు.

మతం పేరిట దాడులు ప్రమాదకరం



సమావేశంలో మాట్లాడుతున్న అజిత

వెంకటగిరి టౌన్, మార్చి 10: మతం పేరిట దాడులు ప్రమాదకరమని స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజిత అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం స్థానిక కాళహస్తి శేషయ్య స్మారక గ్రంథాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరల పెరుగుదలతో అన్ని నిత్యావసర సరుకులు ఆకాశాన్నంటాయని, ప్రజల్లో వ్యతిరేకత రాకుండా పాలకులు మతత్వ రాజకీయాలకు ఆజ్యం పోస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక మతం పేరిట సాగిస్తున్న దాడులతో అనేక కుటుంబాలు వీధిన పడ్డాయని, ప్రధానంగా మహిళలే బాధితులుగా మిగిలారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం అమ్మకాలు పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్త్రీవిముక్తి సంఘటన సభ్యురాలు రిషిత, ఝాన్సీ, మహిళా న్యాయవాదులు సునీత, కృష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు.

ఓజిలిలో భద్రతా దళాల కవాతు

ఓజిలి, మార్చి 10: మండలంలోని ఓజిలితో పాటు కురుగొండ, పున్నేపల్లి గ్రామాల్లో ఆదివారం భద్రతా దళాలు కవాతు నిర్వహించాయి. ఓజిలి ఎస్‌ఐ రవిబాబు ఆధ్వర్యంలో 50మంది భద్రతా సిబ్బంది కవాతులో పాల్గొన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటన జరగకుండా గ్రామాల్లో నిఘా ఏర్పాటు చేశామని, ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్‌ఐ అన్నారు.